ప్రజాశక్తి

మంగళవారం 9 జనవరి 2024 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల

మార్కాపురం అభ్యర్థిగా జంకె.?

సిఎం జగన్‌తో ఎమ్మెల్యే నాగార్జున, జంకె భేటీ.!

ప్రజాశక్తి-మార్కాపురం



జంకె వెంకటరెడ్డి (ఫైల్)

మార్కాపురం నియోజకవర్గ వైసిపిలో సస్పెన్స్ కొనసాగుతోంది. వైసిపి అభ్యర్థిత్వం కోసం చివరివరకు ప్రస్తుత ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి పోటీలో నిలిచారు. టిక్కెట్ కోసం ఈ ఇద్దరూ గట్టి ప్రయత్నాలే చేశారు. ఈ ఇద్దరూ సోమవారం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారని, జంకె అభ్యర్థిత్వమే చివరకు ఖరారు అవుతుందనేది సమాచారం.!

మార్కాపురం వైసిపి అభ్యర్థిగా జంకె వెంకటరెడ్డి వచ్చే ఎన్నికల్లో పోటీలో నిలుస్తారని ఆ పార్టీ పెద్దలు సంకేతాలిచ్చినట్లు తెలిసింది. మార్కాపురం సిట్టింగ్ ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి వైసిపికి సహకరించాలనే ఉద్దేశంతో అభ్యర్థి ఎంపికలో జాప్యం జరిగిందని తెలిసింది. ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి తండ్రి, మాజీ ఎమ్మెల్యే కె.పి.కొండారెడ్డి ఆరోగ్య పరిస్థితి బాగలేకపోవడంతో ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి కుటుంబీకులంతా హైదరాబాద్‌లోని హాస్పిటల్లో ఉండాల్సి వచ్చింది. కె.పి. ఆరోగ్యం మెరుగైందని తెలిసింది. సిఎంఒ ఆఫీసు నుంచి ఎమ్మెల్యే నాగార్జునరెడ్డికి పిలుపు వచ్చింది. దీంతో ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో సోమవారం సాయంత్రం భేటీ అయ్యారు. పెద్దాయన ఆరోగ్యం ఎలా ఉందని చర్చించినట్లు తెలిసింది. ఆ తరువాత మార్కాపురం నియోజకవర్గంలో పరిస్థితి ఏమిటనేది తెలుసుకున్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన ఒప్పందానికి కట్టుబడి ఉండాలని ఎమ్మెల్యే నాగార్జునరెడ్డితో సిఎం జగన్ అన్నట్లు తెలిసింది. గత ఎన్నికల్లో జంకె వెంకటరెడ్డిని కాదని.. మీకు ఇవ్వడం జరిగిందని, ఈ దఫా జంకె వెంకటరెడ్డికి సహకరించాలని, వైసిపి విజయం బాధ్యత మీదేనని భుజం తట్టినట్లు తెలిసింది. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత త్యాగం చేసిన అందరికీ న్యాయం జరుగుతుందనే భరోసాతో పంపినట్లు సమాచారం. జంకె వెంకటరెడ్డి కూడా సోమవారం సిఎం జగన్‌ను కలిసినట్లు తెలిసింది.

గణనీయంగా తగ్గిన సాగు

- రెండు సీజన్లలో కలిపి 3.61 లక్షల ఎకరాల్లో నిలిచిపోయిన సాగు
- సాగయిన పంటలో 3.50 లక్షల ఎకరాల్లో పంటలకు నష్టం
- రబీ సాగుపై కూడా ఆశలు వదులుకున్న రైతులు



తుపాను కారణంగా దెబ్బతిన్న వరిపైరును పరిశీలిస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా (ఫైల్)

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఈ ఏడాది బాపట్ల జిల్లాలో పంటల సాగు గణనీయంగా తగ్గిపోయింది. ఖరీఫ్ కాలంలో సకాలంలో వర్షాలు పడక రైతులు ఇబ్బందులు పడ్డారు. తీరా పంట చేతికి అంది వచ్చే దశలో వచ్చిన తుపానుతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. వర్షాలు పడక కొంతమేర, తుపాను కారణంగా కొంత పంట భూములు సాగుకు నోచుకోలేదు. ప్రకృతి అనుకూలంగా లేదని గ్రహించిన రైతులు అత్యధికులు సాగుకు సిద్ధం కాలేదు. దీంతో జిల్లాలో ఖరీఫ్, రబీ సీజన్లలో పంట విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోయింది.

ఖరీఫ్‌లో సాధారణ సాగు విస్తీర్ణం 3,78,408 ఎకరాలు కాగా ఇందులో 2,66,569 ఎకరాల్లో మాత్రమే పంటల సాగు జరిగింది. రబీలో సాధారణ పంటల సాగు 3,86,970 ఎకరాలు కాగా ఇప్పటి వరకు 1,37,636 ఎకరాల్లో మాత్రమే పంటల సాగు జరిగింది. మొత్తంగా రెండు సీజన్లలో కలిపి జిల్లాలో 3.61 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటల సాగు నిలిచిపోయింది. జిల్లాలో సంభవించిన తుపాను కారణంగా రెండు సీజన్లలో సాగు చేసిన ఉద్యానవన పంటలతో సహా వివిధ రకాల పంటలు 3.50 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని ప్రాథమికంగా అంచనాలు వేశారు.

ప్రకృతి అనుకూలించని కారణంగా ఈ ఏడాది రైతులు నష్టపోవడంతో పాటు పంట ఉత్పత్తులు బాగా తగ్గిపోతున్నాయి. ప్రధానంగా ధాన్యంతో పాటు వాణిజ్య పంటలు, తృణధాన్యాల దిగుబడులు జిల్లాలో తగ్గిపోనున్నాయి. ఖరీఫ్‌లో సాగు చేసిన వరి పంటతో పాటు వేరుశనగ, పొగాకు, మొక్కజొన్న, మిరప తదితర పైర్లను రైతులు తుపానుతో నష్టపోయారు. సాధారణంగా ఖరీఫ్‌లో పంటల సాగు చేయడం కుదరని రైతులు రబీలో పంటల సాగుకు సన్నద్ధమవుతారు. మాగాణి సాగు కోసం సరిపడా సాగు నీరు లభించక రైతులు వరి సాగుకు పూనుకోలేదు. దీంతో రబీలో వరి సాధారణ సాగు విస్తీర్ణం 50,347 ఎకరాలు కాగా 17,106 ఎకరాల్లో మాత్రమే వరి సాగు జరిగింది. ఆరుతడి పంటలుగా లేదా రెండో పంటగా రైతులు మినుము సాగు చేస్తారు. కానీ ఈ రబీలో మినుము సాధారణ సాగు విస్తీర్ణం 61 వేల ఎకరాలు కాగా 10 వేల ఎకరాల్లోనే సాగు చేశారు. మొక్కజొన్న సాగు విస్తీర్ణం 74 వేల ఎకరాలు కాగా 11 వేల ఎకరాల్లోనే సాగు చేపట్టారు. పెసర సాగు విస్తీర్ణం 37 వేల ఎకరాలు కాగా 882 ఎకరాల్లో సాగు చేశారు. జొన్న సాగు విస్తీర్ణం 34 వేల ఎకరాలు కాగా 964 ఎకరాల్లో సాగు చేశారు. గత ఏడాది వైట్‌బర్లీ పొగాకు సాగు రైతులకు కొంచెం లాభసాటిగా ఉండడంతో ఈ రబీలో ఎక్కువగా రైతులు సాగు చేశారు. పొగాకు సాధారణ సాగు ▶ 2లో

రావినూతలలో

నేటి నుండి క్రికెట్ పండగ

8లో ▲



ఒంగోలులో మున్సిపల్ కార్మికుల సమ్మెనుద్దేశించి మాట్లాడుతున్న అండ్రా మాల్యాద్రి



రేపల్లెలో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

కళ్లకు గంతలు కట్టుకొని నిరసన

3లో ▲

మున్సిపల్ కార్మికుల పట్ల

వివక్ష ప్రదర్శించడం దుర్మార్గం

- కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అండ్రా మాల్యాద్రి విమర్శ
- 14వ రోజు కొనసాగిన మున్సిపల్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఏళ్ల తరబడి మున్సిపాలిటీలను నమ్ముకొని దళిత, గిరిజనులు, బలహీన వర్గాలకు చెందిన వారు పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్నారని, అలాంటి పేదల సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం వివక్ష ప్రదర్శించడం దుర్మార్గమని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర కార్యదర్శి అండ్రా మాల్యాద్రి అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, మున్సిపల్ కార్మికులందరినీపర్మినెంట్ చేయాలని ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారానికి 14వ రోజుకు చేరింది. 14వ రోజుసమ్మెలో భాగంగా మున్సిపల్ కార్మికులు కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. కార్మికుల సమ్మెకు కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అండ్రా మాల్యాద్రి మద్దతు తెలిపి ▶ 2లో

● కోలాహలంగా ఎడ్ల పందేలు



జనసేన పార్టీ దర్శి నియోజకవర్గ నాయకులు గరికపాటి వెంకట్ ఆధ్వర్యంలో దర్శిలో నిర్వహిస్తున్న జాతీయస్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలు సోమవారం కూడా ఉత్సాహంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ హాజరయ్యారు.

8లో ▲

మున్సిపల్ కార్మికుల పట్ల వివక్ష ప్రదర్శించడం దుర్మార్గం

(మొదటిపేజీ తరువాయి)

మద్దతు తెలిపి మాట్లాడారు. ఎన్నికలకు ముందు జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వస్తే దళితులను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేస్తానని, మున్సిపాలిటీలలో పనిచేసే కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తానని, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేస్తానని.. ఇలా అనేక హామీలు ఇవ్వడం జరిగిందన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత కార్మికులకు, ఉద్యోగులకు ఇచ్చిన హామీలు ఏవీ కూడా నెరవేర్చలేదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి మున్సిపల్ కార్మికుల విషయంలో మాట తప్పారని విమర్శించారు. 14 రోజులుగా మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తున్నా పట్టించుకోకపోవడం, వారి సమస్యల పట్ల పట్టీపట్టనట్లు వ్యవహరించడాన్ని తప్పుపట్టారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు రకరకాల వేతనాలు అమలు చేస్తోందన్నారు. పర్మినెంట్ కార్మికులకు లక్షల్లో వేతనం, ఆప్కాస్ కార్మికులకు ఒక వేతనం, కోవిడ్ కార్మికులకు ఒక రకం వేతనం, ఇంజినీరింగ్ కార్మికులకు ఒక రకం వేతనం ఇస్తున్నారని వివరించారు. ఒకే రకం పనిచేసే కార్మికులకు ఒకే రకమైన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా ఎమ్మెల్యేలకు, మంత్రులకు రూ.లక్షల్లో జీతాలు కట్టబెడుతుందన్నారు. ప్రభుత్వం స్పందించి మున్సిపల్ కార్మికుల కోర్కెలు పరిష్కరించి, వారి సమ్మెను విరమింపజేసేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. లేని పక్షంలో మున్సిపల్ కార్మికుల సమ్మెను ప్రజా ఉద్యమంగా మార్చి ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్ మాట్లాడుతూ కార్మికుల సమస్యను పరిష్కరించకుండా పోటి కార్మికులను పనిలో పెట్టి సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు ప్రభుత్వం పూనుకోవడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వం ఆలోచన మార్చుకొని తక్షణమే కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లాలోని ఉద్యోగ, కార్మికులందరినీ ఐక్యం చేసి ప్రభుత్వం మెడలు వంచుతామని పేర్కొన్నారు. సమ్మెకు సిఐటియు జిల్లా నాయకులు పూసపాటి వెంకట్రావు, ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అయ్యపరెడ్డి, పెన్షనర్ల అసోషియేషన్ జిల్లా కార్యదర్శి శేషయ్య, శ్రామిక మహిళా జిల్లా కార్యదర్శి కల్పన మద్దతు తెలిపారు. ధర్నా కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి టి మహేష్, నగర నాయకులు జి రమేష్, తంబి శ్రీనివాసులు, ఎస్‌డి హుస్సేన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కె సుబ్బారాయుడు, కొర్నెపాటి శ్రీనివాసరావు, బి కోటేశ్వరరావు, ఎస్‌కె ఖాదర్‌వలీ, ఈ నాగులు, టి విజయమ్మ, శ్రీలక్ష్మి, ఆర్ శ్రీనివాసరావు, కె వెంకటేశ్వర్లు, కె బాలకృష్ణ, ఆర్ రాములు, రాజీవ్ గాంధీ, రాంబాబు, దివ్య, సరిత, తదితరులు పాల్గొన్నారు.

గణనీయంగా తగ్గిన సాగు

(మొదటిపేజీ తరువాయి)

విస్తీర్ణం 14 వేల ఎకరాలు కాగా 28 వేల ఎకరాల్లో సాగు జరిగింది. మరికొన్ని పంటల సాగు జరగాల్సి ఉన్నప్పటికి ఆరుతడి పంటల సాగుకు కూడా నీరు లభించే పరిస్థితి లేకపోవడంతో రైతులు ఆలోచనలో ఉన్నారు. పెట్టుబడి ఖర్చుతో పాటు సాగునీటి కోసం ఆయిల్ ఇంజన్లకు అధిక వ్యయం అవుతున్న నేపథ్యంలో రైతులకు పంటల సాగు అధిక ఖర్చుతో కూడుకున్నదైంది. ఈ కారణంగా రైతులు పంటల సాగుకు దూరమవుతున్నారు.

ఎంపిని కలిసిన జడ్‌పిటిసి

ప్రజాశక్తి-కొనకనమిట్ల



ఒంగోలులో ఎంపీ శ్రీనివాస్‌రెడ్డిని సోమవారం కొనకనమిట్ల జడ్పిటిసి అక్కిదాసరి ఏడుకొండలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొనకనమిట్ల మండలంలోని పలు సమస్యలను ఎంపీకి వివరించారు. వీరితోపాటు రేగడిపల్లి సింగిల్ విండో అధ్యక్షులు కామసాని వెంకటేశ్వరరెడ్డి, గొట్లగట్టు ఉపసర్పంచి కోనేటి ఉన్నారు.

మార్కాపురంలో పేరుకుపోయిన చెత్త

దుర్గంధంతో ప్రజల ఇక్కట్లు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

పారిశుధ్య కార్మికుల సమ్మెతో చెత్తా చెదారం పేరుకు పోయింది. రోడ్లపై ఎక్కడ చూసినా ప్లాస్టిక్ వ్యర్థాలు దర్శనమిస్తున్నాయి. చెత్తకుప్పలు, మురుగు కాలువల నుంచి దుర్వాసన వెదజల్లుతోంది. ప్రస్తుతం పొరుగు సేవల కార్మికులు సమ్మెలో ఉండటంతో రెగ్యులర్ కార్మికులపై పనిభారం పెరిగింది, ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరించే క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) వాహనాలు ఆగిపోయాయి. దీంతో పారిశుధ్యం అధ్వానంగా తయారైంది.

రోజుకు 35 మెట్రిక్ టన్నుల చెత్త సేకరణ

మార్కాపురం పురపాలక సంఘం పరిధిలో 2011 గణంకాల ప్రకారం పట్టణ జనాభా 85 వేలు ఉంది. 19 వేల ఇళ్లు ఉన్నాయి. పట్టణంలో పారిశుధ్య పనుల నిర్వహణకు 2 డివిజన్లుగా విభజించారు. రోజుకు 35 మెట్రిక్ టన్నులు చెత్తను సేకరించి ఘన, వ్యర్థ పదార్థాల నిర్వహణ కేంద్రానికి తరలిస్తున్నారు. అందుకు గాను 4



చెరువు కట్ట సమీపంలోని పాఠశాల వద్ద ఇదీ దుస్థితి



జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలకు వెళ్లే వీధిలో..

ట్రాక్టర్లు, 5 డీజల్ ఆటోలు, రెండు చిన్న కంపాక్టర్లు, ఒక పెద్ద కంపాక్టర్ను, ఒక చిన్న జెసిబిని వినియోగిస్తున్నారు. పట్టణంలోని 35 వార్డుల్లో పారిశుధ్య పనులు నిర్వహించేందుకు 17 మంది రెగ్యులర్ కార్మికులు, 181 మంది పొరుగుసేవల కార్మికులున్నారు. వీరు కాకుండా అదనంగా దినసరి కూలీలుగా 20 మందిని తీసుకున్నారు. ప్రస్తుతం రెగ్యులర్ కార్మికులు మినహా మిగిలిన కార్మికులంతా సమ్మెలోకి వెళ్లారు. నిబంధనల ప్రకారం ప్రతి 500 మంది జనాభాకు ఒక కార్మికుడిని ఏర్పాటు చేయాల్సి ఉంది. ప్రస్తుతం పురపాలక సంఘంలో ఆ పరిస్థితి లేదు.

నిలిచిన క్లాప్ వాహనాలు

ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరించే క్లాప్ (క్లీన్ ఆంధ్రప్రదేశ్) వాహనాలను నిలిపేశారు. పురపాలక సంఘంలోని 21 క్లాప్ వాహనాలు ప్రతి రోజూ ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరిస్తున్నాయి. సమ్మెలో ఉన్న కార్మికులు వీటిని అడ్డుకోవడంతో అవి కార్యాలయానికే పరిమితమయ్యాయి. దీంతో పట్టణంలోని ప్రధాన రహదారులు మినహా మిగిలిన ప్రాంతాల్లో చెత్తకుప్పలు పేరుకుపోయాయి.

స్పందన అర్జీలపై ప్రత్యేక దృష్టి : కలెక్టర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

స్పందన అర్జీలపై ప్రత్యేక దష్టి పెట్టి కచ్చితంగా పరిష్కరించాలని కలెక్టర్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని స్పందన హాలులో 'స్పందన', 'డయల్ యువర్ కలెక్టర్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి కలెక్టర్ ఫిర్యాదులు, విజ్ఞప్తులను స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో సుమారు 230 అర్జీలు వచ్చాయన్నారు. స్పందనలో వచ్చిన అర్జీలను నిర్దిష్ట వ్యవధిలోపు కచ్చితంగా పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు. అర్జీలు రీఓపెన్ కాకుండా చూడాలన్నారు. అర్జీలను పరిష్కరించలేకపోతే అందుకుగల కారణాలను అర్జీదారులకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. అర్జీలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

డయల్ యువర్ కలెక్టర్‌కు విశేష స్పందన

తొలుత డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో ప్రజలు ఫోన్లో ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా, మండల స్థాయి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వీటిపై అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో ఆయన మాట్లాడారు.

– జరుగుమల్లి మండలం పాలేటిపాడు గ్రామం నుంచి జి. వెంకాయమ్మ ఫోన్ చేసి సర్వే నెంబర్ 106 లో ఉన్న తమ భూమిని సర్వే చేశారని, ఉండాల్సిన విస్తీర్ణం కంటె 14 సెంట్లు తక్కువగా ఆన్‌లైన్‌లో నమోదు చేశారన్నారు. మిగతా భూమిని కూడా ఆన్‌లైన్‌లో ఎక్కించి తనకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్ స్పందిస్తూ ఈ సమస్యపై సమగ్ర విచారణ చేసి సమస్యను పరిష్కరించాలని జరుగుమల్లి తహాశీల్దారును ఆదేశించారు.



స్పందనలో అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్

– కనిగిరి మండలం పునుగోడు గ్రామం నుంచి ఎం. సుబ్బారెడ్డి ఫోన్ చేసి తమ భూమికి సంబంధించిన 1(బి) రావడం లేదని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ స్పందిస్తూ ఈ సమస్యను పరిష్కరించాలని కనిగిరి తహాశీల్దారును ఆదేశించారు.

– కనిగిరి మండలం తుమ్మగుంట గ్రామం నుంచి వి.శివకష్ణ ఫోన్ చేసి సర్వే నెంబర్ 247-3లో ఉన్న తమ భూమిని ఇతరులు ఆక్రమించుకున్నారని, తమకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్ స్పందిస్తూ ఈ విషయంపై సమగ్ర విచారణ చేసి సమస్యను పరిష్కరించాలని కనిగిరి తహాశీల్దార్‌ను ఆదేశించారు.

– పొదిలి మండలం మల్లవరం గ్రామం నుంచి ఎన్.వెంకటరెడ్డి ఫోన్ చేసి సర్వే నెంబర్ 153-1, 153-2, ఖాతా నెంబర్ 919 లోని భూమి వివాదంలో ఉందని, ఈ పొలాన్ని ఎవరూ సాగు చేయకపోయినప్పటికీ సిసిఆర్‌సి కార్డును ఇచ్చారని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జేసీ కె.శ్రీనివాసులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఉమాదేవి, లోకేశ్వరరావు, వరకుమార్ ఝాన్సీ లక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల తనిఖీ

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండలో సోమవారం నాడు విద్యుత్ విజిలెన్స్ అధికారులు ఆకస్మికతనిఖీలు నిర్వహించారు. కందుకూరు ఈఈ ఎం వీరయ్య విజిలెన్స్ ఈఈ టి శ్రీనివాసులు ఆధ్వర్యంలో పట్టణంలో ఆకస్మిక దాడులు నిర్వహించి కేసులను నమోదు చేశారన్నారు. 9 బృందాలుగా విడిపోయి ఈ దాడులు నిర్వహించిన వారిలో పి యుగంధర్, రాఘవేంద్రరావు, సెక్షన్ ఏఇ సిహెచ్ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి-కెకెమిట్ల

కొనకనమిట్ల మండలం నాగంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబులను ఎంపిటిసి కోండ్రు వెంకటేశ్వర్లు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని పాఠశాలకు మంచిపేరు తెచ్చుకోవాలన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ విశ్వసనీయతను చాటుతూ ప్రజల పక్షాన నిలిచిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లనాయక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో జింకకు గాయాలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ కందుకూరు మధ్యలో ఉన్న కనుమల్ల దగ్గర సోమవారం నాడు జరిగిన రోడ్డు ప్రమాదంలో జింకకు తీవ్ర గాయాలైన సంఘటన జరిగింది. పొలాల్లో నుంచి రోడ్డు దాటుతుండగా జింకను లారీ ఢీ కొట్టింది. దీంతో జింకకు కాలుకు, నడుము వద్ద తీవ్ర గాయాలు కావడంతో గమనించిన చుట్టుపక్కల ప్రయాణికులు వెంటనే స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఎస్సై టి శ్రీరాంకు సమాచారం తెలియజేయడంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని జరిగిన ప్రమాదం గురించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం జింకను అటవీ శాఖ అధికారులు స్వాధీనం చేసుకొని మెరుగైన వైద్యం కోసం ఒంగోలుకు తరలించారు.

ఆలయ ఆదాయం రూ.87 వేలు

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణ స్వామి వారి ఆలయానికి ఆదివారం రూ.87,361 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి గణపం రమణారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వామివారి దర్శనం టికెట్లు అమ్మకం ద్వారా రూ.42,360, స్వామి వారి లడ్డూ ప్రసాదం అమ్మకం ద్వారా రూ.20,925, స్వామి వారి ఆలయం వద్ద నిర్వహిస్తున్న శాశ్వత అన్నదాన పథకం నిర్వహణకు దాతలు ఇచ్చిన విరాళాలు రూ.21,560, ఇతర విరాళాలు రూ.2,516 వచ్చినట్లు చెప్పారు.



ట్యాబ్‌లు అందజేస్తున్న హెచ్‌ఎం

మార్పుల అధ్యయనానికే ట్యాబ్‌లు..

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని, విద్యారంగంలోని బోధనా విధానంలో వస్తున్న మార్పులను అధ్యయనం చేయడానికి 'ట్యాబ్'లు ఎంతో దోహదపడతాయని ఒంగోలులోని పివిఆర్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.లక్ష్మీప్రసన్న అన్నారు. పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేసిన 'ట్యాబ్'లను సోమవారం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న ట్యాబ్‌లు విద్యార్థుల అభ్యున్నతికి ఎంతగానో ఉపకరిస్తాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కూడా సాంకేతిక పరిజ్ఞానం జోడించి విద్యాబోధన చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఎనిమిదో తరగతి నుంచి విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తుందన్నారు. పెద్దపెద్ద కార్పొరేట్ స్కూల్స్‌లో కూడా ఈ విధమైన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యాబోధన అందుబాటులో లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను అందింపుచ్చుకొని, ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆరిగ ప్రతాప్, ఎ సుధారాణి, వి నిర్మల, యు రాధాకుమారి, మధు పాల్గొన్నారు.



సంబరాలలో పాల్గొన్న విద్యార్థులు

ఘనంగా సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-ఒంగోలు

స్థానిక కోటవీధిలో గల కేరళ హైస్కూల్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రాజు మాస్టారు హాజరై భోగి మంట వెలిగించి.. సంక్రాంతి సంబరాలు ప్రారంభించారు. స్కూల్ కరస్పాండెంట్ శిబి మైఖేల్ మాట్లాడుతూ విద్యార్థులు సంక్రాంతి పండుగను తల్లిదండ్రుల సంరక్షణలో చక్కగా ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. అనంతరం బొమ్మల కొలువు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సైమా సిబి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కళ్లకు గంతలు కట్టుకొని నిరసన

- 28వ రోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె - కంభంలో సొమ్మసిల్లిన అంగన్‌వాడీ కార్యకర్త

ప్రజాశక్తి-చినగంజాం

అంగన్‌వాడీల సమ్మె సోమవారం 28వ రోజుకు చేరింది. అంగన్‌వాడీలు చినగంజాం తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు జి.ప్రతాప్‌కుమార్ మాట్లాడుతూ అంగన్వాడీల ఉద్యమంపై ఎస్మా ప్రయోగించడం దుర్మార్గమని, ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్.2ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

రేపల్లె: ఎస్మా చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ కళ్లకు గంతలు కట్టుకుని అంగన్‌వాడీ కార్యకర్తలు నిరసన తెలిపారు. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు కళ్లకి గంతలు కట్టుకుని ప్రదర్శన నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి.. నివాళులర్పించారు. అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె ఝాన్సీ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీల పోరాటానికి విశాల మద్దతు వస్తోందన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ ఉద్యోగం నుంచి తొలగిస్తామని, డ్యూటీలో చేరండని భయపెట్టడం సమంజసం కాదన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్, సిఐటియు రేపల్లె ప్రాజెక్ట్ కార్యదర్శి కె వాణి, నాయకులు డి జ్యోతి, ఎన్ కష్ణకుమారి, నిర్మలజ్యోతి, బేబీ రాణి, రజిని, దీప్తి, ప్రజా సంఘాల నాయకులు వై కిషోర్, కె ఆశీర్వాదం పాల్గొన్నారు.



చినగంజాంలో కళ్లకు గంతలతో అంగన్‌వాడీల నిరసన



కంభంలో సొమ్మసిల్లి పడిపోయిన కార్యకర్త

స్పృహతప్పి పడిపోయిన కార్యకర్త

కంభం: స్థానిక కందులాపురం సెంటర్‌లో అంగన్వాడీల సమ్మె సోమవారం కొనసాగింది. దీక్షలో కూర్చున్న హజరత్ గూడెంకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్త చిన్నాదేవి సోమవారం స్పృహ తప్పి పడిపోయింది. దీంతో అంగన్వాడీ కార్యకర్తలు 108లో ఆమెను కంభం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీక్షల్లో సీఐటీయు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, 108 జిల్లా అధ్యక్షులు భాస్కర్, బిల్డింగ్ వర్కర్స్ కార్యదర్శి షేక్ ఖాజావలి, సీఐటీయు మండల కార్యదర్శి టి.దానం పాల్గొన్నారు.

స్పందన అర్జీల పరిష్కారానికి చర్యలు

కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో స్పందన అర్జీలు వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో కలెక్టర్ అధికారులతో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన అర్జీలు ప్రభుత్వం విధించిన గడువులో పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. భూములకు సంబంధించిన సర్వే సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని, సర్వే సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన అర్జీలు గడువులోగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ, డి.పి.ఓ రాంబాబు, డి.అర్.డి.ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ కష్ణ, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్, గహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రసాద్, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, డిఎస్ఓ విలియమ్స్, డిఎం శ్రీలక్ష్మి పాల్గొన్నారు.



అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా



కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న వికలాంగులు

తహశీల్దార్, ఎస్ఐపై కలెక్టర్‌కు ఫిర్యాదు

ప్రజాశక్తి-కొత్తపట్నం

మండలంలో వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై మండల స్థాయి అధికారులు సక్రమంగా స్పందించడం లేదంటూ మండల తహసిల్దార్ బివి రమణారావు, కొత్తపట్నం ఎస్సై సాంబశివరావుపై కలెక్టర్ దినేష్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. సోమవారం ఒంగోలు స్పందన కార్యాలయంలో కలెక్టర్ దినేష్‌కుమార్‌ను మండల సమాఖ్య ఆధ్వర్యంలో కలిసి ఫిర్యాదు చేశారు. కొత్తపట్నం మండలంలోని 280 మంది వికలాంగులు కలిసి ఫిర్యాదు చేశారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న యుటిఎఫ్ నేతలు

'సమగ్ర' సిబ్బందికి ఆర్థిక సహకారం

ప్రజాశక్తి-కొత్తపట్నం

మండలంలో సమగ్ర శిక్షలో పనిచేస్తున్న సిబ్బంది, సిఆర్‌పిలకు రూ.42 వేలను యుటిఎఫ్ తరపున ఆర్థిక సహకారం అందజేసినట్లు యుటిఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు ప్రభాకర్‌రెడ్డి, రమణమూర్తి తెలిపారు. సోమవారం ఎంఆర్సి కార్యాలయంలో సమగ్ర శిక్ష సిబ్బంది చేస్తున్న నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలిపి.. ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎస్.వి కొండారెడ్డి, మండల గౌరవాధ్యక్షులు కొప్పోలు హనుమంతరావు, మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి టీవీ రమణమూర్తి పాల్గొన్నారు.

పేకాట జూదరులు అరెస్టు

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

హనుమంతునిపాడు మండలం వేములపాడు గ్రామంలోని పంట పొలాల్లో పేకాట ఆడుతున్న ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.5,020 నగదును, రెండు సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శివ నాగరాజు తెలియజేశారు. అరెస్టు చేసిన వారిని కోర్టుకు హాజరుపరుస్తున్నట్లు తెలిపారు.

దేవరపాలెంలో ఇంగ్లీష్ కార్నివాల్

ప్రజాశక్తి-చీమకుర్తి

మండలంలోని దేవరపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు కార్నివాల్ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దేవర పాలెం,పల్లామల్లి,బొద్దికూరపాడు కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఆంగ్ల నమూనాలు తయారు చేసి ప్రదర్శించారు.కార్యక్రమంలో ఎంఈఓ కె శివాజీ మాట్లాడుతూ ఆంగ్ల భాష ప్రాముఖ్యత తెలిపే విధంగా నమూనాలు ప్రదర్శించడం అభినందనీయమన్నారు. ఈ సంధర్భంగా ఆంగ్ల నమూనాలు ప్రదర్శించిన ఉపాధ్యాయినిలు ఎన్ఎల్ శివపార్వతి, ఎస్ యామిని,వి రాంబాబులను సత్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరెడ్డి, ప్రధానోపాధ్యాయులు పి భాస్కరశాస్త్రీ,పి సుబ్బారావు,రాంబాబు లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉత్తమ నమూనాలు తయారు చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.




ఉపాధ్యాయులను సత్కరిస్తున్న దృశ్యం

ప్రభుత్వ ఉపాధ్యాయుడి ఇంట్లో చోరీ

రూ.60 వేల నగదు, రూ.3 లక్షల విలువైన వెండి అపహరణ

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

పట్టపగలు ఉపాధ్యాయుల ఇంట్లో చోరీ జరిగిన ఘటన మార్టూరు సమీపంలోని కోనంకి గ్రామంలో కలకలం సష్టించింది. బాధితులు,పోలీసులు కథనం ప్రకారం.. కోనంకి గ్రామానికి చెందిన తవ్వా వాసుదేవరావు,శ్యామల దేవి దంపతులు మండల పరిధిలోని తాటివారిపాలెం,బొల్లాపల్లి గ్రామాల్లో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. సోమవారం దంపతులు ఇరువురు యధావిధిగా పాఠశాలలకు వెళ్లారు.మధ్యాహ్నం నుండి ప్రధానోపాధ్యాయులకు మార్టూరు ఎంఈఓ కార్యాలయంలో జరిగిన నాడు -నేడు సమీక్ష సమావేశానికి వాసుదేవరావు హాజరయ్యారు. ఈ క్రమంలో బొల్లాపల్లి పాఠశాలలో విధులు ముగించుకొని సాయంత్రానికి ఇంటికి వచ్చిన శ్యామల దేవి తమ ఇంటి తలుపులు పగలగొట్టి ఉండటాన్ని గమనించి ఆందోళన చెంది ఇంట్లోకి వెళ్లి పరిశీలించింది. బీరువాలో ముంతలో దాచి ఉంచిన రూ 60 వేలు నగదు, 4కేజీల వెండిసామాను,రెండు గ్రాముల బంగారం దొంగతనం జరిగినట్లు గుర్తించారు. మార్టూరు లో ఉన్న భర్తకు సమాచారం ఇచ్చి స్థానికుల సహకారంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ ముసలం శ్రీనివాసరావు క్లూస్ టీమ్ ని పిలిపించి ఆధారాలు సేకరించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.దంపతులు ఇరువురు ఉపాధ్యాయులు కావడంతో ఉదయాన్నే ఎవరి దారిన వారు విధులకు వెళ్లిపోవడం గమనించిన దుండగులు రెక్కీ నిర్వహించి దొంగతనానికి పాల్పడినట్లుగా పోలీసులు గుర్తించారు జాతీయరహదారి కి సమీపంలో పట్టపగలు చోరీ జరగడంతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.దొంగతనం జరిగిన ఇంటిని మార్టూరు సీఐ అక్కేశ్వరరావు పరిశీలించారు.



చోరీ జరిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న పోలీసులు



జెసి శ్రీధర్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఆటో వర్కర్స్

ఆటో రంగాన్ని కాపాడాలి

ప్రజాశక్తి - బాపట్ల

ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ఆటో కార్మికులు సోమవారం ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బి బుచ్చిరాజు మాట్లాడుతూ ఆటో వర్కర్స్ కు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. పెరిగిన పెట్రోల్, డీజిల్, స్పేర్ పార్ట్స్ ధరలు తగ్గించాలని అన్నారు. ఆటో కార్మికులపై వేస్తున్న చలానాల భారాన్ని తగ్గించాలని కోరారు. ప్రతి మండల కేంద్రంలో ఆటో స్టాండ్లు ఏర్పాటు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన రోడ్డు ట్రాన్స్ పోర్ట్ చట్టాన్ని సవరించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ మాట్లాడుతూ ఆటో కార్మికులు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు చేరువై సేవలు అందిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ప్రవేట్ ట్రాన్స్ పోర్టు రంగాన్ని కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. నిరుద్యోగ సమస్యతో అనేక మంది యువకులు ఆటో రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని అన్నారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరుకు అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రహ్లాద, భాగ్యరాజు, వాసు పాల్గొన్నారు.



ఎస్ఎస్ఎ ఉద్యోగుల పోరాటానికి ఎపిటిఎఫ్ మద్దతు

ఉద్యోగులకు మద్దతు

ప్రజాశక్తి - పంగులూరు

స్థానిక ఎంఇఒ కార్యాలయం వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న ధర్నాకు ఎపిటిఎఫ్ నాయకులు సోమవారం సంఘీభావం తెలిపారు. బోడపాటి సుబ్బారావు సహకారంతో రూ.10వేల ఆర్థిక సహాయం సమగ్ర శిక్ష ఉద్యోగులైన ప్రసన్న, హరిబాబు, సురేష్, కోటేశ్వరరావుకు అందజేశారు. కార్ర్యమంలో ఎపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ రామారావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు జివిఆర్‌కె కిషోర్, మండల అధ్యక్షులు టి వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి షేక్ రహంతుల్లా, ఉపాధ్యాయులు సాంబశివ రావు, సుబ్బారావు, నారాయణ, లలితకుమారి, శ్యామ సుందర్, మూర్తి, ప్రతాప్, రత్తయ్య, జయమ్మ, చిరంజీవ శర్మాచారి, శ్రీనివాసరావు, శేషగిరిరావు, భాస్కరమూర్తి, వేణుబాబు, మారుతి, మమత, మస్తాన్ వలి పాల్గొన్నారు.



పెన్షన్ల పంపిణీ సభలో ఎంపి మోపిదేవి వెంకటరమణారావు

నూతన పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి - చెరుకుపల్లి

ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వైఎస్ జగన్మోహన్ రెడ్డి నూరుశాతం అమలు చేశారని ఎంపి మోపిదేవి వెంకటరమణరావు అన్నారు. నూతనంగా మంజూరైన పెన్షన్లను పంపిణీ చేశారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన సభలో వైసిపి ఇన్చార్జి డాక్టర్ గణేష్ మాట్లాడారు. సంక్షేమ పథకాలను గడప వద్దకే చేర్చిన ఘనత వైసిపి ప్రభుత్వానిదని, అర్హత ప్రామాణికంగా అవినీతికి తావులేని అందిస్తున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిదని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రత్న ప్రసాద్, చెన్ను కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఎన్ని చట్టాలు తెచ్చినా బెదిరేది లేదు



అంబేద్కర్ సెంటర్లో అంగన్‌వాడీల మానవ హారం



చీరాలలో అంబేద్కర్ విగ్రహానికి అంగన్‌వాడీల వినతి

ప్రజాశక్తి - బాపట్ల

వేతనం చట్టం పోయి ఎస్మా చట్టం తెచ్చినంత మాత్రాన అంగన్‌వాడీలు భయపడేది లేదని, అంగన్‌వాడీల సమ్మె మరింత ఉధృతం చేస్తామని అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి రేఖ ఎలిజిబెత్ అన్నారు. సమ్మెలో భాగంగా పట్టణంలో అంగన్‌వాడీలు చేపట్టిన 24గంటల రిలే నిరాహార దీక్ష కొనసాగుతోంది. సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలకు న్యాయవాదులు సంఘీభావం తెలిపారు. అంగన్‌వాడీల సమ్మె శిబిరం వద్ద నుండి అంబేద్కర్ విగ్రహం వరకుభారీ సోమవారం ర్యాలీ నిర్వహించారు. మానవహారంగా ఏర్పడి అంబేద్కర్ విగ్రహంకు వినతి పత్రం సమర్పించారు. జిల్లా కార్యదర్శి రేఖ ఎలిజిబెత్ మాట్లాడుతూ అంగన్‌వాడీలపై ఎస్మా చట్టాన్ని ఉపయోగించి బెదిరించే చర్యలు ప్రభుత్వం మానుకోవాలని అన్నారు. మూడో రోజు 24 గంటల రిలే నిరాహార దీక్షలో వై మేరీమణి, ఆర్ చైతన్య, ఎన్ పద్మజ, ఎం కామేశ్వరి కూర్చున్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి మజుందార్, సిపిఎం పట్టణ కార్యదర్శి తిరుమలరెడ్డి, సిఐటియు నాయకులు శరత్, సామేలు, సిపిఎం సీనియర్ నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో శైలశ్రీ, హేమమాలిని, శారద, ఝాన్సీ, శ్రీలత, గీత, కుమారి పాల్గొన్నారు.

అమృతలూరు : అంగన్‌వాడీ కార్యకర్తలు నల్ల జెండాలు చేతబట్టి వీధుల్లో నిరసన ర్యాలీ చేవారు. ఈసందర్భంగా సిఐటియు నాయకులు బి అగస్టీన్ మాట్లాడారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి చట్ట వ్యతిరేకంగా తెచ్చిన ఎస్మా చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు. ఎస్మా జిఓ ప్రతులను తగలబెట్టి నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎం రత్నకుమారి, ఎస్ సుజాత, ఎం లలితకుమారి, సరళ, సిహెచ్ దుర్గ, ప్రసన్నపాల్గొన్నారు.

యద్దనపూడి : మండలంలోని అనంతవరం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అంగన్‌వాడీల సమ్మె శిబిరం వద్దకు వచ్చి సంఘీభావం తెలిపారు. అత్యవసర సహాయ నిధి హుండీలో నగదు వేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామ్ మోహన్, రాఘవరెడ్డి, రవి, అంగన్‌వాడీ నాయకురాండ్రు జ్యోత్స్న, రేవతి, రమ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

పంగులూరు : అంగన్‌వాడీలపై ప్రభుత్వం ఎస్మా ప్రయోగించడం అన్యాయమని, ప్రభుత్వం వెంటనే ఆ జీఓను తొలగించాలని కోరుతూ తహాశీల్దారు కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు సోమవారం ధర్నా చేశారు. ఎస్మా జీఓ కాపీలను తగులు పెట్టారు. తక్షణమే ఎస్మను రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి గుడిపాటి మల్లారెడ్డి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

కొల్లూరు : అంగన్‌వాడి యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం సమ్మె చేశారు. అంగన్‌వాడీలను బెదిరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన ఎస్మా చట్టం జీఓను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు నల్ల రిబ్బన్లు ధరించి నల్ల బెలూన్లతో అంబేద్కర్ బొమ్మ వరకు ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ ర్యాలీకి టిడిపి మండల అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, జనసేన మండల అధ్యక్షులు ఎం చలమయ్య మద్దతు ప్రకటించారు. సిఐటియు నాయకులు బొనిగల సుబ్బారావు, సెక్టర్ లీడర్స్ పద్మ, కాశి, బాల, ఆదిలక్ష్మి, వనజ సౌభాగ్య లక్ష్మి పాల్గొన్నారు.

అద్దంకి : అంగన్‌వాడీ కార్యకర్తలపై ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని ప్రయోగించడాన్ని వ్యతిరేకిస్తూ స్థానిక తహాశీల్దారు కార్యాలయం వద్ద జీఓ నెంబర్2 కాపీలను అంగన్‌వాడీ కార్యకర్తలు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు తంగిరాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకురాలు జి శారద మాట్లాడుతూ ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అనిత, ధనలక్ష్మి, లక్ష్మి పాల్గొన్నారు.

చెరుకుపల్లి : ఎస్మా చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ కార్యకర్తలు నల్లని రిబ్బన్లను కళ్ళకు కట్టుకొని నిరసన తెలిపారు. సమస్యలు పరిష్కరించ కుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఇంకొల్లు రూరల్ : అంగన్‌వాడి కార్యకర్తలు పావులూరులో సోమవారం నిరసన చేపట్టారు. నల్లటి దుస్తులు ధరించి ఎస్మ ఎమర్జెన్సీ చట్టాలను రద్దు చేయాలని నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. పావులూరు టిడిపి నాయకులు, మాజీ జెడ్పిటిసి గుంజి వెంకట్రావు, బొట్టు శ్రీనివాసరావు, రాంబాబు అంగన్‌వాడీల దీక్ష శిబిరం వచ్చి అల్పాహారం అందించి మద్దతు తెలిపారు. రైతు సంఘం నాయకులు కందిమళ్ళ రామకోటేశ్వరావు, మాదాల అంజయ్య మద్దతు ప్రకటించారు. సిఐటియు కార్యదర్శి నాగండ్ల వెంకట్రావు, ప్రాజెక్టు లీడర్లు బిక్కి సరళ, టీ జ్యోతి, అనురాధ, భారతి, శ్రీదేవి, దేవమణి, వెంకటరమణ, అనురాధ, అరుణ, క్రాంతి, మరియమ్మ, నాగూరమ్మ, సుబ్బారావమ్మ, సుజాత, దేవమ్మ, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

సంతమాగులూరు : చిత్తశుద్ధి లేని ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం అంగన్‌వాడీల నిరసన, దీక్షలకు ఆయన సంఘీభావాన్ని తెలిపారు. ప్రభుత్వం స్పందిస్తున్న తీరు తప్పుబట్టారు. ఎన్నికల ముందు పాదయాత్రలో జగన్మోహన్‌రెడ్డి హామీలు గుప్పించి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించారని అన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడి నాయకులు మస్తాన్ బి, శ్రీదేవి, మల్లేశ్వరి, ఎస్తేరా రాణి, నిర్మల, ఆదెమ్మ, రమణ, టిడిపి నాయకులు తేలప్రోలు రమేష్, చేవూరి వాసురెడ్డి, ధూపాటి ఏసోబు, గాడిపర్తి వెంకటరావు, కుంచాల వీరనారాయణ పాల్గొన్నారు. అంగన్‌వాడీలకు యుటిఎఫ్ నాయకులు పుల్లారావు, పి వలిఖాన్, వై పోతురాజు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ గంగయ్య, బత్తుల హనుమంతరావు సంఘీభావం తెలిపారు.

నిజాంపట్నం : ఎస్మా చట్టాన్ని రద్దు చేయాలని న్యాయదేవత రూపంలో కళ్ళకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. అంగన్‌వాడీ నాయకులు ఉషా, రాజేశ్వరి మాట్లాడుతూ ఎస్మా చట్టం ఎత్తివేసి సమస్య సానుకూలంగా పరిష్కరించాలని కోరారు. గ్రామస్థాయి నుండి ప్రజల మద్దతుతో ఉధ్యమం ఉధృతం చేస్తామని అన్నారు.

కారంచేడు : అంగన్‌వాడిల సమ్మె సందర్భంగా స్థానిక తహాశీల్దారు కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. సిఐటియు నాయకులు పి కొండయ్య మాట్లాడుతూ అంగన్‌వాడీల ఉద్యమంపై ఎస్మా ప్రయోగించడం దుర్మార్గం అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి నాయకులు శ్రీలక్ష్మి, క్రీస్తు రాజ్యం, కళ్యాణి, హాఫీజ, శివ లీల, ఆదిలక్ష్మి, రాధా పాల్గొన్నారు.

చీరాల : తహాశీల్దారు కార్యాలయం నుంచి అంబేద్కర్ భవన్లోని అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి ఎస్మా చట్టాన్ని రద్దు చేయాలని వినతి పత్రం అందజేశారు. సిఐటియు కార్యదర్శి ఎం వసంతరావు, ప్రమీల, జి సుజీవన, ఏ బ్యూలా, భూలక్ష్మి, సులోచన, శిరీష, నిర్మల, జ్యోతి పాల్గొన్నారు.

చిన్నగంజాం : అంగన్‌వాడి కార్యకర్తలు తహాశీల్దారు కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి జి ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ అంగన్‌వాడీల ఉద్యమంపై ఎస్మా ప్రయోగించడం సిగ్గుచేటన్నారు. తక్షణం జిఓ రద్దు చేయాలని కోరారు.

భట్టిప్రోలు : స్థానిక తహాశీల్దారు కార్యాలయం వద్ద జరుగుతున్న శిబిరంలో నల్ల కండవాలు వేసుకొని నిరసన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సమ్మె కొనసాగుతుందని హెచ్చరించారు. ప్రభుత్వం జారీ చేసిన జీఓ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

పర్చూరు : ఎస్మా చట్టానికి వ్యతిరేకంగా అంగన్‌వాడి కార్యకర్తలు, ఆయాలు స్థానిక తహాశీల్దారు కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. కళ్ళకు గంతలు కట్టుకొని మోకాళ్ళ మీద నినాదాలు చేశారు. సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె శ్రీనివాసరావు, బండారు చినదాసు, ఎం డేవిడ్, రైతు సంఘం ఉపాధ్యక్షులు బండి శంకరయ్య పాల్గొన్నారు.



అద్దంకిలో జిఒ ప్రతులు దగ్ధం చేస్తున్న అంగన్‌వాడీలు



సంతమాగులూరులో అంగన్‌వాడీలకు మద్దతుగా గొట్టిపాటి

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి



కలెక్టరేట్ వద్ద మున్సిపల్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - బాపట్ల

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్టు కార్మికుల పర్మినెంట్ చేయాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు, ఎఐటియుసి ఆధ్వర్యంలో ధర్నా, ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు సమస్యలను పరిష్కరిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కార్మికులు స్పందనలో జెసికి అందజేశారు. ధర్నాలో సీఐటీయు నాయకులు ఎన్ బాబురావు, వై సింగయ్య, కోటేశ్వరి, అంకమ్మరావు, హరిబాబు, ప్రమీల, ఏఐటీయూసీ రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి దాసు, మాల్యాద్రి, సత్యవతి, మేరమ్మ పాల్గొన్నారు.

పొర్లు దండాలతో కార్మికుల నిరసన

అద్దంకి : మున్సిపల్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులు నిరవధిక సమ్మె చేశారు. రోడ్డుపై పొర్లు దండాలు పెడుతూ కార్మికులు తమ నిరసనను తెలిపారు. కార్యక్రమంలో ఆదాం, భీష్మ, అంజమ్మ, వెంకట్ పాల్గొన్నారు.



అద్దంకిలో మున్సిపల్ కార్మికుల పొర్లు దండాలు

'ఎస్మా'ను ఉపసంహరించుకోవాలి

- జెవివి జిల్లా గౌరవ సలహాదారు ఎవి.పుల్లారావు
- వినూత్న రీతిలో అంగన్‌వాడీల నిరసన

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలు కోసం పోరాడుతున్న అంగన్‌వాడీలపై ప్రయోగించిన ఎస్మా చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని జన విజ్ఞాన వేదిక జిల్లా గౌరవ సలహాదారులు ఎవి. పుల్లారావు డిమాండ్ చేసారు. అంగన్‌వాడీ వర్కర్స్, వాల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద చేపట్టిన 24 గంటల నిరవధిక రిలే నిరాహారదీక్షలు 3వ రోజుకు చేరాయి. చేరుకున్నాయి. ఈ కార్యక్రమానికి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పుల్లారావు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలు కోసం, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ ఇవ్వాలని 28 రోజులుగా పోరాడుతుంటే ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తూ ఎస్మా చట్టాన్ని విధించటం సరైన చర్య కాదన్నారు. అంగన్‌వాడీలు గొంతెమ్మ కోర్కెలు కోరటం లేదని, కనీసవేతనం 26వేలు ఇవ్వాలన్నారు. కెవిపిఎస్ రాష్ట్రకార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తుందన్నారు. అణచివేతకు గురిచేయటం చరిత్రలో లేదన్నారు. ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అయ్యపరెడ్డి మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ అమలు కోసం పోరాడుతుంటే ఎస్మా విధిస్తామనటం అవివేకమన్నారు. అనంతరం ఆల్ ఫెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జి.శేషయ్య, దళిత బహుజన ఫోరం ఆలిండియా ప్రధాన



ఒంగోలులో దీక్షలను ప్రారంభిస్తున్న ఎవి.పుల్లారావు

కార్యదర్శి మేళం భాగ్యరాజు, ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకటరావు, సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి యం.రమేష్ మాట్లాడారు.

సమ్మెకు రాజకీయపార్టీలు మద్దతు

అంగన్‌వాడీల సమ్మెకు వివిధ పార్టీల నాయకులు మద్దతు తెలియజేశారు. మద్దతు తెలిపిన వారిలో టిడిపి జిల్లా అధ్యక్షుడు నూకసాని బాలాజీ, కామేపల్లి శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఈదా సుధాకర్‌రెడ్డి, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్ ,జనసేన జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్,రాష్ట్ర అధికార



నాగులుప్పలపాడులో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

ప్రతినిధి రాయపాటి అరుణ, ఇండిపెండెంట్ లేబర్ అధ్యక్షులు, దాసరి సుందరం ఉనా నరు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కెవి.సుబ్బమ్మ, ప్రశాంతి, నిర్మల జ్యోతి, హేమీయా, పద్మ, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

పామూరు : రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందని సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ విమర్శించారు. సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన తెలతిపారు. ఈ సందర్భంగా హనీఫ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి



దర్శిలో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

కొట్టాలన్నారు. టిడిపి మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తే అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. అంగన్‌వాడీల సమ్మెలకు సిపిఎం, సిపిఐ, టిడిపి జనసేన నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ హెల్పర్స్ నాయకురాలు రాజలక్ష్మి, కె.మాల్యాద్రి ఎస్‌కె.మస్తాన్ ఇస్మాయిల్, ఆవాజ్ అధ్యక్షుడు గౌస్ బాషా, టిడిపి నాయకులు షేక్ రహంతుల్లా శేషు, మహేష్, అమీర్‌బాబు, సత్యనారాయణ, జనసేన నాయకులు మహి, రహీం, సిపిఐ నాయకుడు వజ్రాల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మద్దిపాడు : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు కళ్ళు, చెవులు మూసుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు మాట్లాడుతూ ప్రభుత్వం దొడ్డిదారిన జీవో నెంబర్ 2 ను తీసుకొచ్చిందని, దాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించు కుంటే ప్రభుత్వాన్ని గద్దె ది ం ఎ్ ు తా వ ు ని హెచ్చరించారు. ఈ సమ్మెలో సిఐటియు నాయకులు ఆదిలక్ష్మి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.



మద్దిపాడులో అంగన్‌వాడీల మానవహారం

కొండపి : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు జీవోనంబరు 2 దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు మాట్లాడుతూ ప్రభుత్వం ఎస్మా ఎత్తి వేయాలన్నారు. అనంతరం మంత్రి సురేష్‌కు నాయకులు వినతి పత్రం అందిచేసి తమ సమస్యలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకుడు వందనం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కెజి.మస్తాన్ పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించకుండా ఎస్మా ప్రయోగిస్తామని ప్రక టించడం అన్యాయమన్నారు. వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు వెంకట సుబ్బమ్మ, దుర్గాభవాని, రజనీ ,ప్రమీల, రమాదేవి, ముత్యాలమ్మ, పాల్గొన్నారు.

కంభం : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు జీవో నంబరు2 కాపీలను దహనం చేసిన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం కాలం సుబ్బారావు మాట్లా డుతూ అంగన్‌వాడీలపై ఎస్మా ఎత్తి వేయాల న్నారు. అంగన్‌వాడీల సమస్యలను తక్షణమే పరిష్క రించకపోతే సమ్మెను మరింత ఉధతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 108 వాహన యూనియన్ జిల్లా అధ్యక్షుడు భాస్కర్, ఎఐటియుసి నాయకులు షేక్ ఇబ్రహీం, సిఐటియు మండల కార్యదర్శి దానం, సిఐటియు నాయకుడు వెంకట్ ,బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి షేక్ ఖాజావలి,



కంభంలో జీవో 2 కాపీలు దహనం చేస్తున్న అంగన్‌వాడీలు

అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

కనిగిరి : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలియజేశారు. నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిసి. కేశవరావు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సుజాత, సీత, రజిని, భాగ్యలక్ష్మి, రాజేశ్వరి, సౌందర్య, రామసుబ్బులు, డివైఎఫ్ఐ నాయకుడు నరేంద్ర, ఐద్వా నాయకులు బషీరా, శాంతకుమారి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు జీవో 2 కాపీలు దహనం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి డికెఎం.రఫీ, అంగన్‌వాడీ నాయకులు షేక్ ముంతాజ్, సుబ్బమ్మ, వెంకటలక్ష్మి, భారతి, ధనలక్ష్మి, మేరికుమారి, కాశీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

దర్శి : అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి అమలు చేయకుండా ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం దుర్మార్గమని సిఐటియు నాయకుడు తాండవ రంగారావు తెలిపారు. సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు తిరుపతమ్మ, నాగజ్యోతి, అచ్చమాంబ, సుజాత, జయమణి, అణిత, శివకుమారి, నాగమణి, మల్లేశ్వరి, వెంకటరమణ, విశ్వవాణి పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్ : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు తమ మెడలకు ఉరితాడు బిగించుకొని వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్



గిద్దలూరులో మెడకు ఉరితాళ్లలో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

హెల్పర్స్ యూనియన్ నాయకులు డి.స్వర్ణ, మున్న మాట్లాడుతూ అంగన్‌వాడీలపై ఎస్మా చట్టం ప్రయోగించినా సమ్మె ఆపిదిలేదన్నారు. సమస్యలు పరిష్కరించేవరకూ పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు టి. ఆవులయ్య డి.థామస్, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు విజయ, రవణమ్మ, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.



కనిగిరిలో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

వెలిగండ్ల : అంగన్‌వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని జనం విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు వి.మాలకొండరెడ్డి కోరారు. సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు జీవోనంబరు 2 కాపీలను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా యునాయకుడు రాయల మాలకొండయ్య ఈ కార్యక్రమంలో సోమ వెంకట శ్రీలక్ష్మి, అనురాధ, పద్మజ, దమ్ము పద్మావతి, ఆదిలక్ష్మి, వెంకటలక్ష్మి, విజయలక్ష్మి, సుధారాణి పాల్గొన్నారు.

యర్రగొండపాలెం : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు మానవ హారం చేపట్టారు. ఈ సందర్భంగా జీవో నంబరు 2 కాపీలను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేయకపోగా ఎస్మా ప్రయోగించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవో నంబరు 2ను వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి డికెఎం.రఫీ, ఏరియా కో ఆర్డినేటర్ షేక్ అమీర్‌బాషా, అంగన్‌వాడీ నాయకులు మల్లేశ్వరి, సుభాషిణి,నాగ మల్లేశ్వరి, అరుణ కుమారి, సుజాత, రోజా, సుబ్బులు, సునీత, అరుణ, జయమ్మ, నాగరాజకుమారి, సుబ్బులు పాల్గొన్నారు.



పెద్దదోర్నాలలో జీవో నంబరు 2 కాపీలు దహనం చేస్తున్న అంగన్‌వాడీలు



వెలిగండ్లలో దీక్ష నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు



యర్రగొండపాలెంలో మానవహారం నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు


స్టడీ మెటీరియల్ అందజేస్తున్న రోటరీ ప్రతినిధులు

మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి - అద్దంకి

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శంఖవరప్పాడు సోము రమణారెడ్డి సౌజన్యంతో శంఖవరప్పాడు జెడ్‌పి ఉన్నత పాఠశాల, ధర్మవరం పాలం హనుమారెడ్డి సౌజన్యంతో ధర్మవరం జెడ్‌పి ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్స్ సోమవారం పంపిణీ చేశారు. దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని, బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని రోటరీ అధ్యక్షులు చిన్ని మురళీకృష్ణ అన్నారు. కార్యక్రమంలో సెక్రటరీ చప్పిడి వీరయ్య, పూర్వ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావు, నర్రా శ్రీలక్ష్మి, హెచ్‌ఎంలు ఊటుకూరి శ్రీనివాసులు, సాయి, నాగభూషణమ్మ, ఉపాధ్యాయులు కపర్ది, లక్కరాజు శ్రీనివాసరావు పాల్గొన్నారు.


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

బహుమతులు అందజేత

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని బొమ్మనంపాడు జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో సంక్రాంతి పండుగ సందర్భంగా పిఈటి కె హనుమంతరావు ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. హెచ్‌ఎం సిహెచ్ శ్రీనివాసమూర్తి, ఉపాధ్యాయులు ముగ్గులను పరిశీలించారు. విజేతలకు బహుమతులను అందించారు. ఉపాధ్యాయులు ఎస్ నాగేశ్వరరావు, కోవి శ్రీనివాసరావు, జ్యోతి శ్రీమన్నారాయణ మూర్తి, దామా నాగేశ్వరరావు, పి శంకరరావు, మేదరమెట్ల శ్రీనివాసరావు, పి వెంకటరావు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి - అద్దంకి

ఈనెల 14న మండలంలోని వేలమూరిపాడు గ్రామంలో శ్రీ సీతారామ స్వామి దేవస్థానం వద్ద రోటరీ క్లబ్, మా ఊరు అభివృద్ధి కమిటీ సంయుక్తంగా మండల స్థాయి ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ అధ్యక్షులు చిన్ని మురళీకృష్ణ తెలిపారు. రూ.7116, రూ.5116, రూ.3116, రూ.2116, రూ.1116 చొప్పున ప్రథమ, ద్వితీయ, తృతీయ, నాలుగు, ఐదో బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఎటువంటి రుసుము లేకుండా పేర్లను అద్దంకిలోని ఆకృతి షాపింగ్ మాల్, నవయుగ స్వీట్ షాప్, కావ్య మెస్‌ల నందు రిజిస్టర్ చేసుకోవచ్చని మా ఊరు అభివృద్ధి కమిటీ చైర్మన్ బబ్బురి శ్రీనివాసరావు తెలిపారు. 93477 74141, 98667 38093 నంబర్లకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

కబడ్డీ జట్ల ఎంపిక

ప్రజాశక్తి - చిన్నగంజాం

ఉమ్మడి ప్రకాశం జిల్లా జూనియర్ బాలురు, బాలికలు కబడ్డీ జట్ల ఎంపిక నిర్వహిస్తున్నట్లు ప్రకాశం జిల్లా కబడ్డీ అసోషేసియన్ ఆర్గనైజింగ్ సేక్రేటరి చెరుకూరి పుల్లయ్య సోమవారం తెలిపారు. ఈనెల 10న స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాల నందు ఎంపికలు జరుగుతాయని తెలిపారు. ఎంపికైన జట్లు ఈ నెల 20నుండి 23వరకు కర్నూల్ జిల్లా నంద్యాలలో జరుగు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పల్గోంటారని తెలిపారు. క్రీడాకారులు అధర్ కార్డ్ తీసుకొని రావాలని తెల్లిపారు. వివరములకు 6301015775, 8900886373 నంబర్లలో సంప్రదించాలని అన్నారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోజట్ల నుండి బెస్ట్ ప్లేయర్స్ ని ఎంపిక చేసి ఫిబ్రవరి 1నుండి 4వరకు తెలంగాణాలో జరిగే జూనియర్ నేషనల్ చాంపియన్ షిప్‌లో పాల్గొనేందుకు అవకాశం కల్పిస్తారని తెలిపారు.

అభివృద్ధి చేసి చూపిస్తా : హనిమిరెడ్డి

ప్రజాశక్తి - పంగులూరు

వచ్చే ఎన్నికల్లో ఒక్కసారి తనకు ఓటు వేసి గెలిపిస్తే మీ బిడ్డ లాగా పని చేస్తా. అలా పనిచేయలేకపోతే తానే రాజీనామా చేసి వెళ్ళిపోతానని వైసిపి ఇన్చార్జి పానెం హనిమిరెడ్డి ప్రజలను కోరారు. స్థానిక వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ యార్డులో సోమవారం వైఎస్ఆర్ పెన్షన్ కానుక పంపిణీ సభలో ఆయన మాట్లాడారు. 2024లో అద్దంకి నుండి పోటీ చేస్తున్నానని, తనను ఆశీర్వదించాలని కోరారు. మండలంలో ప్రతినెల రూ.రెండు కోట్ల 40లక్షలు వస్తున్నాయని అన్నారు. నియోజకవర్గంలో ప్రజలు మార్పును కోరుకుం టున్నారని అన్నారు. ఎంపీడీఓ రామాంజనేయులు మాట్లాడుతూ మండలంలో 122కొత్త పింఛన్లు వచ్చాయని, వీటికి రూ.3లక్షల 60వేలు అదనంగా వచ్చి చేరాయని చెప్పారు. ఇప్పుడు మండలంలో 8,031 పింఛన్లకు నెలకు రూ.2కోట్ల 40 లక్షలు వస్తున్నాయని చెప్పారు. స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ నుండి గుర్రంపై ఎక్కించి జేజేలు పలుకుతూ, బాణాసంచా పేలుస్తూ ఊరేగింపుగా సభా స్థలికి తీసుకువచ్చారు. సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో వైసిపి సేవాదల్ జిల్లా అధ్యక్షులు పులికం కోటిరెడ్డి, వైసిపి ప్రచార కమిటి జిల్లా అధ్యక్షుడు జంపాని రవిబాబు, ఎంపీపీ తేళ్ల నాగమ్మ, బివి కృష్ణారెడ్డి, పల్లపు రాము, పసుమర్తి సుధాకర్, ఏపిఎం జ్యోతి ప్రసాద్, లక్ష్మీనరసింహస్వామి దేవాలయం మాజీ చైర్మన్ జువ్వి రాము, స్వయంపు హనుమంతరావు, రేణింగవరం సర్పంచ్ హరిప్రసాదరెడ్డి, కొండమూరు సర్పంచి బండి శివకుమారి, మండల కో ఆప్షన్ నెంబరు కాసింఖాన్ పాల్గొన్నారు.


పెన్షన్ పంపిణీ సభలో వైసిపి ఇన్‌ఛార్జి హనిమిరెడ్డి

అద్దంకి : పేదల అభివృద్ధి కోసం జగనన్న కాలనీలు ఏర్పాటు చేశారని, లబ్ధిదారులు నిర్మాణాలు చేపట్టాలని వైసీపీ ఇన్చార్జి పానెం హనిమిరెడ్డి సూచించారు. మండలంలోని వేలమూరుపాడు జగనన్న కాలనీ ముఖ ద్వార నిర్మాణ పనులకు ఆయన సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

సాంకేతిక పరిజ్ఞానంతో కేసుల దర్యాప్తు

ప్రజాశక్తి - రేపల్లె

నేర నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయని, వాటిని నిరంతరం పర్యవేక్షించాలని డిఎస్పి టి మురళీకృష్ణ ఆదేశించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆయన సోమవారం తనిఖీ చేశారు. ఎస్‌హెచ్‌ఓ, రైటర్, కంప్యూటర్, సిబ్బంది విశ్రాంతి గదులను, కేస్ ప్రాపర్టీ భద్రపరిచిన గదిని పరిశీలించారు. సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రౌడీలు, అనుమానితులు, పాత నేరస్తుల వివరాలు, గ్రామాల్లో వర్గ విభేదాల గురించి వాకబు చేశారు. సాంకేతిక పరజ్ఞానాన్ని ఉపయోగించుకుని పెండింగ్ కేసులను సత్వరం పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. వార్షిక తనిఖీలో భాగంగా తనిఖీ చేస్తున్నట్లు విలేకర్లకు తెలిపారు. స్టేషన్ పరిధిలో 2023లో 350కేసులు నమోదవగా 89కేసులు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. వీటిని త్వరగా పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సిబ్బందికి సూచనలు చేశామని తెలిపారు. మహిళలు, మైనర్ బాలికలపై ఎవరైనా నేరాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో సిఐ నజీర్ బేగ్, ఎస్‌ఐ హరిబాబు, ఎస్‌ఐ నవీన్ కుమార్ పాల్గొన్నారు.


పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న డిఎస్‌పి మురళీకృష్ణ

అథ్లెటిక్స్ పోటీల్లో క్రీడాకారుల సత్తా

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

విశాఖపట్నం రైల్వే గ్రౌండ్స్ వేదికగా ఆంధ్ర ప్రదేశ్ మాస్టర్స్ అథ్లెటిక్స్ మీట్ ఈ నెల 6, 7తేదీల్లో నిర్వహించారు. పోటీల్లో బాపట్ల జిల్లా నుంచి 19మంది క్రీడాకారులు వివిధ అంశాల్లో తలపడ్డారు. 32బంగారు పతకాలు, 19రజత పతకాలు, 8కాంస్య పతకాలు సాధించి పతకాల పట్టికలో పురుషుల విభాగాల్లో రాష్ట్రంలో అగ్ర స్థానంలో నిలిచారని జిల్లా జట్టు మేనేజర్ షేక్ నజీర్ తెలిపారు. వీటిలో షేక్ నజీర్ 100, 200మీటర్ల పరుగు పందెంలో 2బంగారు పతకాలు, హర్డిల్స్ లో బంగారు పతాకం, కె శంకరరావు డిస్క్ త్రో, జావలిన్ త్రో, పోల్ వాల్ట్ జంప్ విభాగాల్లో 3 బంగారు పతకాలు సాధించినట్లు తెలిపారు. కుంభా సాంబశివరావు పోల్ వాల్ట్, హై జంప్, లాంగ్ జంప్ విభాగాల్లో 3బంగారు పతకాలు లభించాయి. షేక్ ఇమామ్ 100ఇంటు 4రిలే పరుగులో, 400 ఇంటూ 4రిలేలో బంగారు పతకం, 800, 1500మీటర్ల పరుగు పందెంలో రెండు రజత పతకాలు సాధించారు. బత్తుల సాంబ శివరావు హై జంప్, హ్యామర్ త్రో రజత పతకాలు, షార్ట్ పుట్‌లో కాంస్య పతాకం సాధించారు. లక్ష్మి నారాయణ 40ఏళ్ల వయస్సు విభాగంలో 800, 1500మీటర్లలో, లాంగ్ జంప్‌లో బంగారు పతకం, మేకల రవి 100ఇన్ టూ 4రిలేలో బంగారు పతకం, 200 మీటర్ల పరుగు పందెంలో రజతం సాధించారు.


అథ్లెటిక్స్‌లో పతకాలు సాధించిన క్రీడాకారులు

10, 11 తేదీల్లో గ్రూప్-2పై అవగాహన

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

జెవివి సాంస్కృతిక విభాగం సహకారంతో ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్, కెవిఆర్, కేజీఆర్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఈ నెల 10, 11తేదీల్లో గ్రూప్2పై అవగాహన సదస్సు ఇర్వహిస్తున్నట్లు జెవివి రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. సంక్రాంతి పండుగ సాంస్కృతిక మేళ, గ్రూప్2 పోటీ పరీక్షలపై అవగాహన, ఊరూరా జన విజ్ఞానం అంశాలపై చర్చ ఉంటుందని తెలిపారు. ఫిబ్రవరి మాసంలో ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక 13వ జాతీయ మహాసభలు చత్తీస్ ఘడ్ రాజధాని రాయపూర్‌లో జరుగుతాయని తెలిపారు. దీనికీ సంబంధించిన కర పత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మచ్చ సాహెబ్‌రెడ్డి, భోగిరెడ్డి శ్రీరాములు, అక్కల వెంకటేశ్వర్లు, కోట చిన్న మీరారెడ్డి, ఆసోది జాన్‌రెడ్డి, గంగాధరరావు, ఎస్‌కె సుభాని, కె బాబు, బ్రహ్మారెడ్డి, దాసరి లక్ష్మి, ఎస్‌కె పీరా సాహెబ్, సుభాష్ చంద్ర, పృధ్వీరాజ్, లోకేష్ పాల్గొన్నారు.



కరపత్రం ఆవిష్కరిస్తున్న కోట వెంకటేశ్వరరెడ్డి


చేనేత పరికరాలు అందజేస్తున్న మోపిదేవి వెంకటరమణరావు

కులవృత్తులకు ఆదరణ

రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ

ప్రజాశక్తి - రేపల్లె

కులవృత్తులను ఆదరించేందుకు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు అన్నారు. మండలంలోని పెటేరు గ్రామంలో ఏర్పాటు చేసిన చేనేత సదస్సులో ఆయన మాట్లాడారు. నేతన్న నేస్తం, చేయూత వంటి పథకాల ద్వారా నేతన్నలకు అండగా ఉన్నట్లు తెలిపారు. ఆధునిక టెక్నాలజీని చేనేతలకు చేరువు చేయాలనే లక్ష్యంతో యంత్ర పరికరాలను అందిస్తున్నట్లు చెప్పారు. వైసిపి ఇన్చార్జ్ డాక్టర్ గణేష్ మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతి కుటుంబాన్ని ఆదుకోవాలనే లక్ష్యంతో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని చెప్పారు. బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మల్లికార్జున, వైసీపీ గ్రామ ఇంఛార్జి కనపర్తి రవి కిరణ్ మాట్లాడుతూ ప్రతి చేనేత కార్మికుడు తనకాళ్లపై తను నిలబడడానికి జగనన్న ఎంతో తోడ్పాటు అందించారని అన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కనపర్తి వసుమతి, హ్యాండ్లూమ్స్ ఏడి ఉదయ్ కుమార్, ఎంపీపీ పెనుమాల సుశీల, మేడికొండ సుధాకర్, చంద్రహాసన్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మండలి అంజయ్య, దారం విజయ్, వైస్ ఎంపీపీ రావు లక్ష్మి నెహ్రూ ప్రభాకర్, చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి పట్టేం శ్రీనివాసరావు, చెరుకుపల్లి జెడ్పిటిసి మర్రివాడ పావని ప్రసాద్, పిచ్చయ్య శాస్త్రి పాల్గొన్నారు.


పరామర్శించిన ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

'గొట్టిపాటి' పరామర్శ

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలోని పలువురి కుటుంబాలను ఎంఎల్‌ఎ గొట్టిపాటి రవికుమార్ సోమవారం పరామర్శించారు. స్థానిక 3వ వార్డులో నాగిడి కొండయ్య భార్య ఇటివలే మృతి చెందారు. ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించారు. 11వ వార్డులో విశ్రాంత ఎఎస్‌ఐ గొంచిపాతల ఐజాక్ ప్రభాకర్ ఇటివల మృతి చెందారు. ఆయన చిత్రపటానికి, కొండముది బ్రహ్మాచారి ఇటివలే కాలంచేయగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. 9వార్డులో కొత్తపల్లి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రముఖ సామాజిక వేత్త పంతంగి జ్యోతయ్యకి శస్త్రచికిత్స జరుగగా ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. 19వ వార్డు నందు టిడిపి సీనియర్ నేత షేక్ మస్తాన్ వలి సోదరుడు షేక్ బొమ్మసా ఇటివల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సంతమాగులూరు మండలం సజ్జాపురంలో నూనె సుబ్బారావు జ్ఞాపకార్థ కూడికకు హాజరయ్యారు. కామేపల్లిలో గాడిపర్తి రామారావు కుమారుని నిర్యాణంనకు హాజరై గాడిపర్తి చంటి బాబు చిత్రపటానికి నివాళులు అర్పించారు. వెల్లలచెరువు గ్రామ టిడిపి నాయకులు మన్నెం వెంకట్రావు మాతృమూర్తి మాణిక్యమ్మ దశదిన కార్యక్రమానికి హాజరై ఆమె చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. కొప్పరం టిడిపి నాయకులు షేక్ ఇబ్రహీం అనారోగ్యంతో బాధపడుతుండగా పరామర్శించి ఆరోగ్య పరిస్తితి గురించి వాకబు చేశారు.

కోడిపందెం జూదరుల అరెస్టు

ప్రజాశక్తి - చిన్నగంజాం

అడివిదిపాలెం, జీడిచెట్లపాలెం గ్రామ శివారులో కోడిపందాల స్తావరంపై ఎస్‌ఐ కె సురేష్ తన సిబ్బందితో సోమవారం మెరుపు దాడి చేశారు. ముగ్గురు వ్యక్తులను, రెండు కోళ్లను, రూ.1800నగదు స్వాధీన చేసుకుని కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్‌ఐ తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఎవరైనా కోడిపందాలు నిర్వహించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

విచ్చలవిడిగా నాటుసారా విక్రయాలు

ప్రజాశక్తి -రేపల్లె

గ్రామాల్లో మద్యం, నాటుసారా అక్రమంగా విక్రయాలు చేస్తున్నారు. రాత్రి వేళల్లో విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. తమవాళ్ళకు ఎదో విధంగా ఉపాధి అవకాశాలు చూపించాలనే లక్ష్యంతో అధికారపార్టీకి చెందిన నాయకులు మద్యం విక్రయాలకు సహాయ సహకారాలు అందిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఏ గ్రామానికి వెళ్లిన అంగడి సరుకుల మాదిరి నాటు సారా, చీప్ లిక్కర్ దొరుకుతున్నాయి. ప్రభుత్వ మద్యం షాపుల తర్వాత సమల్లో మద్యం కోసం బెల్టుషాపులను ఆశ్రయిస్తున్నారు. పట్టణంలో రెండు వైన్ షాపులు, రూరల్‌లో రెండు వైన్ షాపులు ఉండటంతో దూరప్రాంత గ్రామాల్లో చిన్న, చిన్న బడ్డి కోట్లు పెట్టుకుని జీవించే వ్యాపారులు వైన్స్ షాపుల నిర్వాహకులతో సంబంధాలు పెట్టుకుని మద్యం తీసుకువెళ్లి రూ.30నుండి రూ.50 వరకు ఎమ్మార్పీ రేటుకు అదనంగా అమ్ముతున్నారు. పెనుమూడి నుండి లంకేవాని దిబ్బ వరకు ఉన్న కృష్ణ కరకట్ట వెంబడి గ్రామాల్లో గోవా, యానాంకు చెందిన మద్యం దొరుకుతుంది. నల్లూరుపాలెం, పోటుమేరక, తుమ్మల, మోళ్ళగుంట గ్రామాల్లో చిన్న చిన్న కత్తెర పాకలు, హెూటళ్లు, బడ్డి కొట్లలో మద్యం సీసాలు అమ్ముతున్నారు. ఒక ప్రక్క ప్రభుత్వం బెల్టు షాపులను నిషేధించినట్లు చెప్తున్న క్షేత్రస్థాయిలో అందుకు విరుద్ధంగా జరుగుతుంది. మద్యం అక్రమ వ్యాపారం మూడు క్వారటర్లు, ఆరు ఫుల్లులుగా మారింది. నాటు సారా అమ్మకాలు, బెల్ట్ షాపుల నిర్వహణ జరుగుతుంది. నిత్యావసర సరుకులు మాదిరి చీఫ్ లిక్కర్ అందుబాటులో ఉండటంతో గ్రామీణ ప్రాంతాల్లో మందు బాబులు రాత్రిపూట వీరంగాలు వేస్తున్నారు. వైన్ షాపుల్లో పనిచేసే సిబ్బంది సాయంతో అనధికారిక బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారనే అరోపణలు ఉన్నాయి. అధికారిక వైన్ షాపులు ఉన్న గ్రామాలు, మండల కేంద్రం, పట్టణ ప్రాంతాల్లో మధ్యం విక్రయాలు అర్ధరాత్రి నైట్ సేల్స్ పేరుతో అధిక ధరలకు విక్రయిస్తున్నారు. గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, మహిళా పోలీసు, వాలంటరీ వ్యవస్థలు ఉన్నా అక్రమ మద్యంపై ఎటువంటి చర్యలు తీసుకోవటం లేదనే ఆరోపణలు ఉన్నాయి. మద్యం ధరలు అధికంగా ఉండటంతో గ్రామాల్లోని వ్యవసాయ కూలీలు, రోజువారి పనులు చేసుకునేవారు ప్రభుత్వ మద్యం కొనలేక కూలీ, నాలీ చేసుకుని జీవించే పేదలకు నాటు సారా అందుబాటు ధరలో లభించటంతో నాటుసారా విక్రయాలకు డిమాండ్ పెరిగింది. సెబ్ అధికారులు దాడులు చేస్తున్నా కొద్ది సారా తయారీ కేంద్రాలు పుట్టగొడుగుల్లా వెలుగులోకి వస్తున్నాయి. నగరం సెబ్ సర్కిల్ పరిధిలో నిజాంపట్నం మండలం దిండి పంచాయితి అదవల, పరిశావారిపాలెం, కళ్ళిఫలం, కూచినపూడి, అడవులదీవి, నగరం మండలంలోని, నాగళ్ళవారిపాలెం, చినమట్లపూడి తదితర గ్రామాలు నాటుసారా తయారీకీ అడ్డాలుగా మారాయి. రేపల్లె సెబ్ సర్కిల్ పరిధిలోని లంక గ్రామాల్లో నాటు సారా తయారీ విక్రయాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. గత రెండు నెలలుగా ప్రతి రోజూ ఏదో చోట నాటుసారా తయారుకు ఉపయోగించే బెల్లం ఊటను సెబ్ అధికారులు ధ్వంసం చేస్తునే ఉన్నారు. మరో ప్రక్క అధికార ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు పరస్పరం ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకుంటూ సారా తయారీ దారులకు, అమ్మకాలు చేస్తున్న వారికి పరోక్షంగా సహకరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

అధికారుల పర్యవేక్షణ లోపం

అక్రమ మద్యం, నాటుసారా తయారీలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన యంత్రాంగంపై రాజకీయ నాయకుల ప్రభావం ఉండటంతో నామమాత్రపు దాడులు చేస్తూ తమ ఉనికిని చాటుకోవటం పరిపాటిగా మారిందనే విమర్శలు వస్తున్నాయి. గ్రామ, పట్టణ, మండల కేంద్రాల్లో నైట్ సేల్ అరికట్టేందుకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక రాజకీయ కోణం ఉందనే విమర్శలు ఉన్నాయి.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న రోటరీ ప్రతినిధులు

పేదలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - పర్చూరు

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిరాశ్రయులైన నిరుపేదలకు చలిగాలులు ఎక్కువగా ఉన్నందువలన, దోమల నుండి రక్షణ పొందుటకు పర్చూరు బస్టాండ్ ఆవరణ నందు, రోడ్డు కిరువైపులా ఇతర ప్రదేశాల్లో నిద్రించే వ్యక్తులను గుర్తించి 35మందికి రాత్రి పూట దుప్పట్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షుడు నాగబైరు శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి వారికి మౌలిక అవసరాలు తీర్చేందుకు రోటరీ క్లబ్ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి పంబి సదానందరెడ్డి, సభ్యులు నాగుబడి సుబ్బారావు, పాబోలు ఉదయ భాస్కర్, కోట శ్రీనివాసరావు, గడ్డిపాటి శ్రీనివాసరావు, అగ్నిగుండాల కృష్ణ, తోకల కృష్ణ మోహన్, కోమటి ఆంజనేయులు, కారుముడి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.



బలరాంకు స్వాగతం పలుకుతున్న ప్రభుత్వ వైద్యులు

నాణ్యమైన వైద్యం అందించాలి

ప్రజాశక్తి - చీరాల

ఏరియా వైద్యశాలను ఆశ్రయించే పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. స్థానిక ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సమావేశం సోమవారం నిర్వహించారు. వైద్యులు వృత్తిలో నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. హాస్పిటల్‌కు వచ్చే రోగులకు వైద్యసేవలు అందించాలని చెప్పారు. హాస్పిటల్ అభివృద్ధికి చేయవలసిన పనుల గురించి చర్చించారు. సమావేశంలో హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ సుభాషిణి, డెవలప్మెంట్ కమిటీ సభ్యులు డాక్టర్ హైమ సుబ్బారావు, డాక్టర్ ప్రసాద్, అంజమ్మ, చుక్కా నాగలక్ష్మీ, ఏరియా హాస్పిటల్ డాక్టర్లు పాల్గొన్నారు.



ఎస్‌పి వకుల్‌జిందాల్‌ను కలిసిన కొండయ్య

ఎస్పీని కలసిన టిడిపి నేత కొండయ్య

ప్రజాశక్తి - చీరాల

ఎస్పీ వకుల్ జింధాల్‌ను టిడిపి ఇంచార్జి ఎంఎం కొండయ్య ఎస్‌పి కార్యాలయంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లాలో శాంతి భద్రతలను ఎప్పటికప్పుడు పరిరక్షిస్తు సేవలందిండం అభినందనీయం అన్నారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట టిడిపి బిసి సెల్ జిల్లా నాయకులు కౌతరపు జనార్ధనరావు, టిడిపి పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు, టిడిపి మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, వేటపాలెం అధ్యక్షులు బొగ్గుల పార్ధసారథి, తెలుగు యువత అధ్యక్షులు బోయిన శివ, కాగిత ఆంటోని, కోటి మోహన్, పులిపాటి శేఖర్, షేక్ దరీషా పాల్గొన్నారు.

చీరాల : బుర్లవారిపాలెం ఎస్సీ కాలనీలో దగ్ధమైన ఇంటిని టిడిపి ఇన్చార్జ ఎంఎం కొండయ్య సోమవారం పరిశీలించారు. విద్యుత్ షార్టు సర్క్యూట్‌తో ఇల్లు కోల్పోయిన బాధితురాలు జమ్మలమడుగు ప్రమీల ఇల్లును ఆయన పరిశీలించారు. కుటుంబ పరిస్థితి తెలుసుకొని ధైర్యంగా ఉండాలని అన్నారు. తాను అండగా ఉంటా అన్నారు. ఆమెకు ఆర్థిక సహాయం అందచేశారు.

13న టిడిపి అభ్యర్ధి పరిచయ వేదిక



పోస్టర్ ఆవిష్కరిస్తున్న టిడిపి నేతలు

ప్రజాశక్తి - బాపట్ల

బాపట్ల పార్లమెంటు టిడిపి అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేసేందుకు పిట్టలవానిపాలెం మండలం ఖాజీపాలెంకు చెందిన దగ్గుమళ్ళ ప్రసాదరావుకు అవకాశం కల్పించేందుకు చంద్రబాబు హామీ ఇచ్చినట్లు మహిళా నాయకురాలు పల్లం సరోజినీ తెలిపారు. స్థానిక విలియం బూత్ జూనియర్ కళాశాలలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు టిడిపి పార్లమెంట్ అభ్యర్థిగా ప్రసాదరావు పేరు ఖరారైనట్లు తెలిపారు. ఈనెల 13న విలియంబుత్ కళాశాల్లో ప్రసాదరావు ప్రజా పరిచయ వేదిక ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పరిచయ వేదిక గోడ ప్రతులను ఆవిష్కరిం చారు. దగ్గుమళ్ళ రాదేయ్, డి సుందర్రావు, జంగం ప్రవీణ్, బడుగు యోహాను, ఏపూరి భూపతిరావు, కంచర్ల సతీష్, జంగం రాజశేఖర్ అల్లుడు పాల్గొన్నారు.

స్కానింగ్ సెంటర్లకు లైసెన్సులు తప్పనిసరి



స్కానింగ్ సెంటర్ల సమావేశంలో విజయమ్మ

ప్రజాశక్తి - బాపట్ల

గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని వైద్య ఆరోగ్య అధికారి ఎస్ విజయమ్మ సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు స్కానింగ్ సెంటర్ల జిల్లా స్థాయి మల్టిమెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ, జిల్లా స్థాయి సలహా సంఘ, డివిజనల్ స్థాయి సంఘ సభ్యులకు శిక్షణ నిర్వహించారు. చట్టం అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆడపిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రతీ ఐదేళ్లకు స్కానింగ్ సెంటర్ అనుమతులు రెన్యూవల్ చేయించాలని అన్నారు. రిజిస్ట్రేషన్ లేకుండా సెంటర్ నిర్వహిస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి టి వెంకటేశ్వర్లు, శేషు కుమార్, రోహిణి, రత్నశ్రీ, సౌజన్య, డేవిడ్ సొల్మన్ రాజు, పీ శ్రీకాంత్ పాల్గొన్నారు.



పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తున్న కరణం బలరామకృష్ణమూర్తి

పట్టాల పంపిణీ ఎంతో ఆనందం

ప్రజాశక్తి - చీరాల

ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న అసైన్మెంట్ భూములకు పట్టాలు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. పట్టణంలోని బాయిస్ హై స్కూల్ ఆవరణంలోని ఓపేటిలో ఇళ్ళ పట్టాల పంపిణీలో ఆయన మాట్లాడారు. అసైన్డ్ భూముల సమస్యలు సమస్యలను పూర్తి విచారణ చేసి పరిష్కారించి పట్టాలు ఇచ్చిన ఘనత సిఎం జగన్మోహన్‌రెడ్డిదని అన్నారు. 194మంది లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. ఆర్డీఓ సరోజినీ, తహసీల్దార్ జె ప్రభాకరరావు, ఎస్సీ కార్పొరేషన్ ఇడి అర్జున్ నాయక్, వైస్ చైర్మన్లు బొనిగల జైసన్ బాబు, శిఖాకొల్లి రామసుబ్బులు, అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, వైసిపి మండలం అధ్యక్షులు ఆసాది అంకాలరెడ్డి, మల్లెల లలితరాజశేఖర్, చీమకుర్తి బాలకృష్ణ, సల్లూరీ అనిల్, శిఖా సురేష్, బండారు శివపార్వతి, మొగిలి బాబ్జీ, బత్తుల అనిల్, పిఎసిఎస్ చైర్మన్ బోయిన కేశవులు పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

స్థానిక ఆదర్శ హై స్కూలులో సంక్రాతి సంబరాలు ఘనంగా జరిగాయి. ముగ్గుల పోటీలు, బొమ్మల కొలువులు, చిన్నారుల కోలాట ప్రదర్శనలు అందరిని అలరించాయి. పాఠశాల కరెస్పాండంట్ తోటకూర విజయభాస్కర్, ప్రిన్సిపాల్ సునీత పండుగ విశిష్టతను తెలిపారు. సాంప్రదాయ కళలను గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

చీరాల : పేరాల ఎఆర్ఎం స్కూల్‌ల్లో విద్యార్థులకు సైన్స్ లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు నగదు బహుమతులను హెచ్ఎం బి సాల్మన్ రాజు, జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ పవని భాను చంద్రమూర్తి అందజేశారు. కె రాజేంద్రప్రసాద్, వై గాంధీ, యల్లమందేశ్వరరావు పాల్గొన్నారు. ఈపురుపాలెంలో శ్రీ విద్యా భారతి స్మార్ట్ స్కూల్లో ముగ్గుల పోటీలు, గాలిపటాల పోటీలతో పాటు ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. స్కూల్ యాజమాన్యం మళ్ళా వాసవి, చంద్రిక, విజయకృష్ణ పాల్గొన్నారు.



టి షర్ట్‌లు అందజేస్తున్న ఎంపిపి లలితకుమారి

క్రీడాకారులకు టీ షర్టులు పంపిణీ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర ఆటలు ఈనెల 10నుండి మండల స్థాయి పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు ఎంపీపీ డివి లలిత కుమారి, జడ్పిటిసి టి ఉదయ భాస్కర్ చేతుల మీదుగా టీ షర్టులు, టోపీలను ఆయా పంచాయతీల కార్యదర్శులకు సోమవారం అందజేశారు. సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామీణ స్థాయి క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఒ గుమ్మా చంద్రశేఖర్, ఏఒ జలజ, పిఓపిఆర్డి ఊహరాణి, నాయకులు మల్లేశ్వరరావు, బాలాజీ పాల్గొన్నారు.



అశోక్‌బాబుతో సమస్యలు చెబుతున్న వినని గొట్టిపాటి

అశోక్‌బాబును కలిసిన గ్రామస్తులు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

అమర్తలూరు మండలం కూచిపూడిలో ప్రభుత్వ నూతనంగా మంజూరు చేసిన వివిధ రకాల పెన్షన్లను వైసిపి ఇన్చార్జ్ వరికూటి అశోక బాబు చేతుల మీదగా పంపిణీ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు మంజూరు చేస్తుందని అన్నారు. పెన్షన్లతో పాటు వివిధ రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. భట్టిప్రోలు ఎంపీపీ డివి లలిత కుమారి ఆధ్వర్యంలో పెదపులివర్రు గ్రామానికి చెందిన 50మంది మహిళలు, పురుషులు సమస్యలను వివరించారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.

కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

ట్రాన్స్‌కో ఎస్ఇకి కార్మికుల వినతి



ఎస్ఇకి అర్జీ ఇస్తున్న నాయకులు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఎపిసిపిడిసిఎల్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఒంగోలు రీజియన్ కమిటీ నాయకులు ఎపిసిపిడిసిఎల్ ఎస్ఇకి సోమవారం అర్జీ ఇచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ నేతలు వివిధ కేటగిరీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులను సంస్థలో విలీనం చేయాలని, వారి సర్వీస్ ను రెగ్యులర్ చేయాలన్నారు. ,ఉద్యోగ భద్రత కల్పించాలని వారు కోరారు 2022 పి ఆర్ సి ప్రకారం బేసిక్ వేతనం నిర్ణయించి అరియర్స్ తో సహా చెల్లించాలని ,తెలంగాణ మాదిరిగా డైరెక్ట్ పేమెంట్ విధానాన్ని అమలు చేయాలని కోరారు . పెయిడ్ హాలిడేస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కారుణ్య నియామకాలు చేపట్టాలని, ప్రమాదాలు జరిగితే నష్టపరిహారం ,ప్రత్యేక సెలవులు, వైద్య ఖర్చులు ఇవ్వాలన్నారు. కార్మికులందరికీ ఈపిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్‌ను విధిగా అమలు చేయాలని కోరారు. ఈఎస్ఐ పరిమిత దాటిన వారికి మెడికల్ అలవెన్స్, ఇన్సూరెన్స్ కల్పించాలని, . మహిళా ఉద్యోగులకు ఇతర విభాగాలలో మాదిరిగా 5 ప్రత్యేక సెలవులు వర్తింప చేయాలని కోరారు. కార్యక్రమంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు జివి రాగయ్య, ఎం వీరాంజనేయులు, నాయకులు దండే రవికుమార్, ట్రాన్స్‌కో కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

మరో కరోనా పాజిటివ్ కేసు నమోదు

ఆర్‌టిపిసిఆర్ టెస్ట్‌లో నిర్ధారణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో మరో కరోనా పాజిటివ్ కేసు నమోదైంది. నగరంలోని లంబాడీడొంక ప్రాంతానికి చెందిన 30 సంవత్సరాల వ్యక్తికి ఆర్‌టిపిసిఆర్ టెస్టులో కోవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. ఆ వ్యక్తి కోవిడ్ వార్డ్‌లో చికిత్స పొందుతున్నట్లు జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.భగవాన్ నాయక్, ఆర్ఎంఒ డాక్టర్ బి.తిరుమలరావు తెలిపారు. కోవిడ్ లక్షణాలతో బాధపడుతున్న ఆ వ్యక్తికి ఈనెల 7న ఆర్‌టిపిసిఆర్ టెస్టు చేశామని, సోమవారం ఫలితం వచ్చిందన్నారు. వెంటనే ఆ వ్యక్తిని కోవిడ్ ప్రత్యేక వార్డులో చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు సంబంధిత వైద్య అధికారులకి సమాచారం అందించామన్నారు. ప్రజలు ముఖ్యంగా రద్దీ ప్రాంతాల్లో, మార్కెట్, సినిమా హాళ్లు, బస్సులో ప్రయాణించే సమయంలో, పండుగ రద్దీ దష్ట్యా తప్పనిసరిగా మాస్క్ ధరించి దూరం పాటించాలని సూచించారు.

కొనసాగుతున్న 'సమగ్ర' ఉద్యోగుల సమ్మె

సమ్మెకు పలు పార్టీలు, ప్రజాసంఘాల మద్దతు



ఒంగోలులో సమగ్ర ఉద్యోగుల ర్యాలీ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

సమగ్ర శిక్ష ప్రాజెక్ట్‌లో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరుతూ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ జెఎసి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టరేట్ వద్ద చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. తొలుత సమగ్ర శిక్ష ఉద్యోగులు ర్యాలీ చేపట్టి ఒంగోలు ఆర్డీవో వి.విశ్వేశ్వరరావుకి వివతిపత్రం అందజేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని ఒంగోలు ఆర్డీవో హామీ ఇచ్చారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి జెఎసి జిల్లా అధ్యక్షులు ఎం.హరిబాబు అధ్యక్షత వహించారు. టిడిపి ప్రకాశం జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజి మాట్లాడుతూ సమగ్ర శిక్ష ప్రాజెక్ట్‌లో పనిచేస్తున్న ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి తెలియజేసి రాష్ట్ర నాయకత్వంతో మాట్లాడతామన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. ఉద్యోగులకు ఇచ్చిన షోకాజ్ నోటీసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అయ్యప్ప రెడ్డి, గిరిజన ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పేరం సత్యం మద్దతు తెలియజేశారు. సమ్మెలో జిల్లా నాయకులు వినయ్, సింగయ్య, శ్రీదేవి, వంశీ, మహేష్ మాట్లాడుతూ షోకాజ్ నోటీసులు వెంటనే ఉపసంహరించుకోకపోతే తాము సమ్మెను మరింత ఉధృతం చేస్తామన్నారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు కూడా పోరాడుతామని తెలియజేశారు. మధు, వెంకట్రావు, సాల్మన్ బందం పాటలతో అందరిలో ఉద్యమ స్ఫూర్తి రగిలించారు. సమ్మెలో జెఎసి జిల్లా ప్రధాన కార్యదర్శి యు.కళ్యాణి, మధు, నరసింహం, సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

20వ రోజుకు చేరిన సమగ్ర శిక్ష సమ్మె..

బాపట్ల: బాపట్లలో సమగ్ర ఉద్యోగుల సమ్మె సోమవారం 20వ రోజుకు చేరింది. ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.మజుందార్, బాపట్ల సమగ్ర శిక్ష జిల్లా నాయకులు టి.మాణిక్యరావు, అశోక్ రత్నకుమారి, రాజేష్, చలపతిరావు, సలోమన్ పాల్గొన్నారు.



బండ లాగుడు పోటీల్లో ఎడ్లు



ఎడ్లతో గరికపాటి వెంకట్, గొట్టిపాటి రవికుమార్

వచ్చే ఎన్నికల్లో 160 సీట్లు గెలుస్తాం

- అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి
- 'గరికపాటి' ఆధ్వర్యంలో ఉత్సాహంగా బండలాగుడు పోటీలు




మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, పక్కన గరికపాటి వెంకట్

ప్రజాశక్తి-దర్శి

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ, జనసేన ఆధ్వర్యంలో రాష్ట్రంలో 175కు గానూ 160 సీట్లు గెలుస్తామని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. దర్శి, అద్దంకి రోడ్డులో జనసేన దర్శి నియోజకవర్గ నాయకులు గరికపాటి వెంకట్ ఆధ్వర్యంలో జాతీయస్థాయి ఎడ్ల బండలాగుడు పోటీలు సోమవారం కూడా ఉత్సాహంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా గొట్టిపాటి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అన్ని విధాలుగా విఫలమైందన్నారు. టీడీపీ, జనసేన పార్టీలు భవిష్యత్తులో ఎన్నికల్లో గెలుస్తాయని ధీమా వ్యక్తం చేశారు. భారీ స్థాయిలో ఎడ్ల పోటీలు పెట్టడం పట్ల గరికపాటిని అభినందించారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే బీవీ ఆంజనేయులు, దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, టిడిపి, జనసేన నాయకులు ప్రసంగించారు.

ఉత్సాహంగా ఎడ్ల పందేలు

జనసేన దర్శి నియోజకవర్గ నాయకులు గరికపాటి వెంకట్ ఆధ్వర్యంలో ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు పోటీలు మూడో రోజూ ఉత్సాహంగా జరిగాయి. సోమవారం జరిగిన ఎడ్ల పందేలలో 24 జతలు పాల్గొన్నాయి. గరికపాటి వెంకట్ ఎద్దుల జత 4117.7 అడుగులు లాగి.. మొదటి బహుమతి సాధించింది. ఈ సందర్భంగా విజేతలకు జనసేన నాయకులు గరికపాటి వెంకట్‌తో పాటు జనసేన దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొట్టుకు రమేష్ బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిగా రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ బైక్‌ను ఇవ్వనున్నామని గరికపాటి వెంకట్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రభలు ఏర్పాటుచేసి.. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఎడ్ల పందేలు, సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించేందుకు నియోజకవర్గంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, టీడీపీ నాయకులు దారం సుబ్బారావు, చంద్రశేఖర్, బొట్ల కోటేశ్వరరావుతో పాటు ఐదు మండలాల జనసేన, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు వాహనాలు అందజేస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా

'పారిశుధ్య' వాహనాలు మంజూరు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో ఎన్.ఎస్.కే.ఎఫ్.డీ.సీ పథకం కింద రూ.2.53 కోట్ల విలువైన ఎనిమిది వాహనాలను అందజేస్తున్నట్లు కలెక్టర్ పి.రంజిత్‌బాషా వెల్లడించారు. సోమవారం కలెక్టరేట్ ప్రాంగణంలో ఎస్.సి. కార్పొరేషన్ ద్వారా సఫాయి కర్మచారులకు పారిశుధ్య పరిశుభ్ర వాహనాలను కలెక్టర్ పి.రంజిత్ బాషా మరియు బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. జిల్లాలో రేపల్లె, చీరాల, అద్దంకి, బాపట్ల మున్సిపాలిటీల్లో ఎనిమిది మంది లబ్ధిదారులకు వాహనాలను ప్రభుత్వం మంజూరు చేసినట్లు కలెక్టర్ చెప్పారు. ఎస్.సి కార్పొరేషన్ ద్వారా ఇచ్చిన వాహనాలు ఖరీదు ఒక్కొకటి రూ.31,67,326 కాగా ప్రభుత్వ సబ్సిడీ రూ.15 లక్షలు, ఎన్.ఎస్.కె.ఎఫ్.డి.సి. రుణం రూ.16,60,946 మంజూరు చేయడం జరిగిందన్నారు.



క్రికెట్ పోటీలకు సిద్ధమైన స్టేడియం

రావినూతలలో

నేటి నుండి క్రికెట్ పండగ

- 8 రోజులపాటు క్రికెట్ అభిమానులకు సందడి..
- పాల్గొననున్న 16 జట్లు

ప్రజాశక్తి-మేదరమెట్ల

కోరిశపాడు మండలంలోని రావినూతల గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా క్రికెట్ పోటీలు ప్రారంభం కానున్నాయి. రావినూతల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల తొమ్మిదో తేదీ నుండి 16వ తేదీ వరకు అంటే ఎనిమిది రోజుల పాటు క్రికెట్ సందడి నెలకొననుంది. 30వ అంతర్రాష్ట్ర టి20 క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు కారుసాల నాగేశ్వరరావు తెలిపారు. ఈ పోటీలలో టి20, ఫార్మేట్ నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ పోటీలలో కర్ణాటక, తెలంగాణ, చెన్నై, ఆంధ్ర ప్రదేశ్ మరియు ఇతర రాష్ట్రాలకు చెందిన 16 జట్లు పాల్గొనన్నట్లు తెలిపారు. గత 30 సంవత్సరాల నుండి ఈ పోటీలను నిర్వహిస్తున్నామని, మధ్యలో కరోనా వల్ల మూడు సంవత్సరాల పాటు ఈ పోటీలను నిలిపివేశామని, మరలా ఈ సంవత్సరం ప్రారంభిస్తున్నామని చెప్పారు. పాల్గొననున్న జట్లకు వసతి సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతిగా రూ.3 లక్షలు, రూ.2 లక్షలు, మూడో బహుమతిగా రూ.లక్ష బహుకరించనున్నట్లు తెలిపారు. బెస్ట్ బౌలర్, బెస్ట్ బ్యాట్స్మెన్, బెస్ట్ ఫీడర్ బహుమతులును కూడా ఇవ్వనున్నట్లు చెప్పారు. మంగళవారం ఉదయం 9 గంటలకు ఈ పోటీలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా భారత బ్యాడ్మింటన్ మాజీ కార్యదర్శి కరణం పున్నయ్యచౌదరి, ఈ కార్యక్రమానికి అధ్యక్షునిగా సినీ నటులు రఘుబాబు పాల్గొననున్నారు. టోర్నమెంట్ ప్రారంభకులుగా గళ్ళ రామచంద్రరావు, గౌరవ అతిథులుగా డాక్టర్ బి.జవహర్, ఎన్. మోహన్‌దాస్ పాల్గొన్నారు.